JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 316 05 ఆదివారం జూలై 2026 ఎడిటర్ గుంటపల్లి స్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

# బ్యాడ్మింటన్ ఆటపై పెరుగుతున్న క్రేజీ



వార్త 8 వ పేజీలో

# సర్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తోంది

**జనసైన్యం సిటి**

వేములవాడ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన కేంద్ర మంత్రి.రాష్ట్ర ప్రభుత్వం "సర్" ను ఉపయోగించుకుని హిందువల ఓట్లను తొలగించేందుకు పెద్ద ఎత్తున కుట్ర చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. సర్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు సహకరించడం లేదన్నారు. ఫలితంగా అధికారులు క్షేత్రస్థాయిలో హిందువుల ఇండ్లకు పూర్తిస్థాయిలో వెళ్లడం లేదన్నారు. తెలంగాణలోని హిందువులంతా జాగ్రుతం కావాలని, లేనిపక్షంలో తెలంగాణలో హిందువులంతా మైనారిటీలయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

ఈరోజు వేములవాడ నియోజకవర్గంలో పర్యటన సందర్భంగా మేడిపల్లి, బీమారం, కథలాపూర్ మండలాల్లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. అందులో భాగంగా కాచారం గ్రామంలో 18 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన జజ రోడ్డు ప్రారంభించారు. మరో 10లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. దమ్మన్నపేట గ్రామంలో 8 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. దేశాయ్ పేట్ లో 9 లక్షల రూపాయల వీూ లాడ్స్ నిధులతో నిర్మించిన బస్టాండ్ ను ప్రారంభించారు. మరో 36 లక్షల వ్యయంతో నిర్మించిన జజ రోడ్డు ప్రారంభించారు. మన్నెగూడెంలో 10 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఇక కథలాపూర్ మండలం విషయానికొస్తే... గంబీర్ పూర్ లో 4 లక్షల 50 వేల వ్యయంతో సీసీ డ్రెయిన్, పోసానిపేటలో 5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, దూంపేటలో 10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమారం మండలం దేశాయ్ పేటలో మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే...

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గం మేడిపల్లి, కథలాపూర్ మండలాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడానికి రావడం సంతోషంగా ఉంది. ఏ ప్రాంతం బాగుపడాలన్నా ముందు రవాణా సౌకర్యాలు బాగుంటేనే సాధ్యమవుతుంది. అందుకే నేను ఎంపీగా ఎన్నికైనప్పటి నుండి ఇప్పటి వరకు అత్యధిక ప్రాధాన్యత రోడ్ల నిర్మాణానికే ఇచ్చాను. మోదీ గారి ఆశీస్సులు, నితిన్ గడ్కరీ గారి సహకారంతో గ్రామీణ ఉపాధి హామీ, ప్రధానమంత్రి సడక్ యోజన, జ=×ఖీ నిధులతోపాటు జాతీయ రహదారుల విస్తరణ కోసమే ఎక్కువ నిధులు తీసుకొచ్చిన.


**రోడ్ల కోసమే రూ.10 వేల కోట్లు ఖర్చు చేసినం...**

గత 7 ఏళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం 22 వేల కోట్లకుపైగా కేంద్ర నిధులు తీసుకొస్తే, అందులో రోడ్ల నిర్మాణం కోసమే 10 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు ఖర్చు చేసినం. వేమలవాడ నియోజకవర్గంలోనే ఇటీవల మల్యాల నుండి కాచారం వరకు, సిరికొండ నుండి వేములవాడ వరకు 20 కోట్లతో, మేడపల్లి నుండి గోవిందారం వరకు రూ.25 కోట్లతో, సిరికొండ నుండి వేములవాడ వరకు రూ.23 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన.

కేవలం జాతీయ రహదారుల విస్తరణ కోసమే 5 వేల కోట్ల రూపాయలు తీసుకొచ్చినం. దీంతోపాటు జ=×ఖీ (సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్), జాతీయ ఉపాధి హామీ పథకం, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి మిగిలిన నిధులు తీసుకొచ్చి ఖర్చు చేస్తున్నం. ఇప్పటి వరకు ఈ నియోజకవర్గంలో ఎంపీగా పనిచేసిన ఏ నాయకుడు కూడా ఈ స్థాయిలో నిధులు తీసుకువచ్చిన దాఖలాలు లేవు. అందులో భాగంగా 2 వేల 147 కోట్లు నిధులతో కరీంనగర్-వరంగల్ నేషనల్ హైవే పనులను పూర్తి చేసుకుని దసరా నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురాబోతున్నాం. అట్లాగే 578 కోట్ల రూపాయలతో ఎల్కతుర్తి-సిద్దిపేట నేషనల్ హైవే పనులు శరవేగంగా పూర్తవుతున్నాయి. ఈ ప్రాంత చిరకాల వాంఛ అయిన కరీంనగర్, జగిత్యాల హైవే విస్తరణ పనులను ప్రారంభించుకోబోతున్నాం. 2 వేల 3 కోట్లకుపైగా నిధులు మంజూరయ్యాయి. జ=×ఖీ నిధులను సైతం పెద్ద ఎత్తున కరీంనగర్ పార్లమెంట్ కు తీసుకొచ్చిన. గతంలో తెలంగాణ మొత్తానికి 800 కోట్ల సీఐఆర్ఎఫ్ నిధులు మంజూరైతే... అందులో ఒక్క కరీంనగర్ పార్లమెంట్ కే 291 కోట్లు తీసుకొచ్చి 1341 కిలోమీటర్ల మేరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రోడ్లను నిర్మించిన ఘనత సాధించినం. అట్లాగే జాతీయ ఉపాధి హామీ పథకం కింద (వచ్చే జులై 1 నుండి వీబీజీ రామ్ జీ స్కీంగా పేరు మారబోతోంది) రోడ్ల నిర్మాణం కోసమే దాదాపు వెయ్యి కోట్ల దాకా ఖర్చు చేసుకున్నం. గ్రామీణ సడక్ యోజన పథకం కింద వందలాది కోట్లు ఖర్చు చేసి రోడ్లు నిర్మించినం.

**అభివృద్దే నా లక్ష్యం...**

ఎన్నికలప్పుడే రాజకీయాలు. ఎన్నికల తరువాత నా ధ్యాస, శ్వాస అంతా అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న. కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం ఇంకా పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తా. గ్రామగ్రామాన, గల్లీగల్లీలో రోడ్లు వేయిస్తా. రాజకీయాలకు అతీతంగా అందరిని కలుపుకుంటూ పార్లమెంట్ అభివృద్ధికి క్రుషి చేస్తా. కాంగ్రెస్, బీఆర్ఎస్ అనే వివక్ష లేకుండా ఓటేసిన ప్రజల ఆకాంక్ష మేరకు చేయి చేయి కలుపుదాం... వేములవాడ, సిరిసిల్లసహా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుదాం. కలిసి రావాలని అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులను, నాయకులను కోరుతున్నా...



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**అప్పులు, అవినీతి, అక్రమాలు తప్ప ఆ రెండు పార్టీలు చేసిందేమిటి?**


ఇయాళ పేపర్లలో చూసిన బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో 8 లక్షల 21 వేల కోట్ల అప్పు చేస్తే, కాంగ్రెస్ రెండున్నరేళ్లలో 1 లక్షా 77 వేల కోట్లు అప్పు చేసిందట. రాష్ట్ర ఆర్థిక మంత్రే ఈ లెక్కలు చెప్పారు. అంటే ఇద్దరూ కలిసి 10 లక్షల కోట్ల అప్పును తెలంగాణ ప్రజలపై మోపారు. ఇంత అప్పు చేసి ఏం చేశారంటే... చేసిందేమీ లేదు. ఇయాళ జీతాలు, పెన్షన్లు, ఫీజు రీయంబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ, కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించాలంటే కూడా పైసల్లేని దుస్థితి ఏర్పడింది. రెండు పార్టీల 12 ఏళ్లలో చేసిందేమిటంటే... అప్పులు, అవినీతి, అక్రమాలు మాత్రమే. బీఆర్ఎస్ పాలనలో దోచుకున్న సొమ్మునంతా ఫాంహౌజ్ కు తరలిస్తే... కాంగ్రెస్ పాలనలో దోచుకున్నదంతా ఢిల్లీకి పెద్దలకు మూటలు పంపుతున్నారు. అంతే తేడా. రెండు పార్టీలు అవినీతి, అక్రమాల్లో సేమ్ టు సేమ్. రాష్ట్రంలో అంతో ఇంతో అభివృద్ధి జరుగుతుందంటే... కేంద్రం ఇస్తున్న నిధులతోనే... అయినా కేంద్రం ఏమీ ఇవ్వడం లేదంటూ రెండు పార్టీలు డ్రామాలాడుతూ.. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ బిగ్ బాస్ షోను తలపించేలా నాటాకాలాడుతున్నాయి. రెండు పార్టీలు కలిసి రూ.10 లక్షల అప్పు చేసి జనంపై భారం మోపారు. తెలంగాణను శ్రీలంక, పాకిస్తాన్ లా మార్చే ప్రమాదం ఏర్పడింది. గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం 14, 15 ఆర్థిక సంఘం నిధులిస్తే... జీతాలిస్తూ డైవర్ట్ చేస్తున్నారు. అప్పుల ఊబి నుండి బయటకు రావాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సిందే. తెలంగాణ ప్రజలను కోరేదొక్కటే. ఆ రెండు పార్టీలను ఎలిమినేట్ చేయండి. డబుల్ ఇంజన్ సర్కార్ కు అవకాశమివ్వండి. బీజేపీ అధికారంలోకి వస్తే తెలంగాణలో అప్పుల బాధ తీరదు.. అవినీతి ఆగదు. అభివృద్ధి జరగదు.

**వీబీజీ రామ్ జీపై కోర్టుకు వెళ్లడమేంది?**


వీబీజీ రామ్ జీ పథకంతో పనిదినాలు పెంచి ఆస్తులు స్రుష్టించడం తప్పా. దీనిపై కోర్టుకు వెళ్లడం ఏంది?. మోదీకి మంచి పేరొస్తే ఓర్వలేరా?. సర్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తోంది. హిందువుల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోంది. ఇదే జరిగితే తెలంగాణలో హిందువులే మైనారిటీలయ్యే ప్రమాదం ఏర్పడింది. అధికారులకు ప్రభుత్వం సహకరించడం లేదు. మజ్లిస్ తో కుమ్మక్కై కాంగ్రెస్ హిందువుల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోంది.


**రేవంత్ కు శుభాకాంక్షలు..**

కష్టపడి పనిచేసి క్షేత్రస్థాయి నుండి ఎదిగే లీడర్ ను సమాజం గౌరవిస్తుంది. అందులో భాగంగా 20 ఏళ్ల రాజకీయ జీవితాన్ని పూర్తి చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శు భాకాంక్షలు. కేసీఆర్ కూడా కష్టపడి పైకొచ్చిన నాయకులే. కానీ ప్రజలకిచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని కోరుతున్నా...



శ్రీనివాస్ నాగమణి దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు



పరశురాం కు  జన్మదిన శుభాకాంక్షలు.

# విద్యారంగం పై అవగాహన లేని సీఎం రేవంత్ రెడ్డి

జనసైన్యం సిటి




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విద్యారంగంపై ఏ అవగాహన లేదని ,విద్యారంగం పట్ల ఇష్టానుసార నిర్ణయాలు తీసుకుంటూ విద్యారంగాన్ని రేవంత్ రెడ్డి భ్రష్టు పట్టిస్తున్నాడని,విద్యారంగానికి నిధులు ఇవ్వకుండా, ఫీజు బకాయిలు విడుదల చేయకుండా, ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడి అరికట్టకుండా, ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటు అంటూ మిగతా ప్రభుత్వ విద్యాసంస్థలను రేవంత్ రెడ్డి నిర్వీర్యం చేస్తున్నాడని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల కమిషన్ల కోసం రేవంత్ రెడ్డి విద్యాశాఖ తన వద్ద పెట్టుకున్నారని, కేంద్ర మంత్రి బండి సంజయ్ నీట్, సీబీఎస్సీ పరీక్షల అవకతవకలపై మాట్లాడకుండా విద్యార్థుల వ్యతిరేకిగా వ్యవహరిస్తున్నాడని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి ఆరోపించారు

ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా ఆఫీస్ సమావేశం స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జరిగింది.

ఈ సందర్భంగా కసిరెడ్డి మణికంఠ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 30 నెలల కావస్తున్న ఇప్పటివరకు విద్యార్థులకు ఇచ్చిన ఎన్నికల హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదని, పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతుందని, ఫీజు బకాయిలు విడుదల కాక యాజమాన్యాలు విద్యార్థులు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు పైసలు కట్టి మరీ సర్టిఫికెట్ తీసుకుపోతున్నారని, ఫీజు రియంబర్స్మెంట్ ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడితే నేడు రేవంత్ రెడ్డి కమిషన్ల కోసం ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాడని, కాంగ్రెస్ ప్రభుత్వానికి కేరళ ఎన్నికల ప్రచారానికి, వివిధ రాష్ట్రాల్లో పత్రిక ప్రకటనలకు, అందాల పోటీలకు, ఫుట్బాల్ పోటీలకు ఉన్న నిధులు విద్యార్థులకు ఎందుకు ఇవ్వడం లేదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వ విద్య బలోపేతం పట్ల చిత్తశుద్ధి లేదని, 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 తగ్గిస్తామంటే రాష్ట్రంలో ప్రవేట్ విద్యాని ప్రోత్సహించే విధంగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నాడని, ఖాళీగా ఉన్న ఎంఈఓ, డీఈవో పోస్టులను భర్తీ చేయకుండా, పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచాలని, పేద విద్యార్థులందరికీ ఆర్టీసీలో ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలని, రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి తన వద్ద పెట్టుకొని విద్యారంగ సమస్యలపై విన్నవించడానికి రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ ఇవ్వకుండా నియంతలాగా వ్యవహరిస్తున్నాడని, కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల నీట్, సీబీఎస్ఈ పేపర్ లీకేజీ దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఇబ్బందులు పడితే కేంద్ర మత్రి బండి సంజయ్ ఎందుకు ఒకనాడు కూడా మాట్లాడలేదని, తెలంగాణ ఆత్మ గౌరవాన్ని గుజరాత్ గులాంలకు బండి సంజయ్ కిషన్ రెడ్డి తాకట్టు పెట్టారని, కేంద్రం నుండి తెలంగాణ విద్యా రంగానికి పెట్టుబడులను, కొత్త విద్యాసంస్థలను తీసుకురాకుండా దద్దమ్మలుగా వ్యవహరిస్తున్నారని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని రాష్ట్ర ఎంపీలు డిమాండ్ చేయాలని,రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఈ నెల 10న నిర్వహించే వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని, బంద్ ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నిరసన సెగ చూపాలని, బంద్ కి మద్దతుగా ప్రతి విద్యార్థి బంద్ లో పాల్గొనాలని  మణికంఠ రెడ్డి పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మామిడిపల్లి హేమంత్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మునవత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు కనకం సాగర్, జిల్లా నాయకులు కసిరెడ్డి సందీప్ రెడ్డి, బోయిని విష్ణు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

జనసైన్యం సిటి



బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మదాసు సంజీవ్ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో దొడ్డి కొమరయ్య , స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ , మాదాసు సంజీవ్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వారి వర్ధంతుల సాక్షిగా పాఠశాలలు , హాస్టళ్లు దయనీయ స్థితిలో ఉన్నాయని కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పాఠశాలలలో పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు సకాలంలో విద్యార్థులకు అందజేయడంలో రాష్ట్ర విద్యాశాఖ తీవ్ర వైఫల్యం చెందిందని విమర్శించారు. అలాగే విద్యార్థులకు సరిపడ ఉపాధ్యాయులు లేక ఒక్కొక్క ఉపాధ్యాయుడు రెండు మూడు సబ్జెక్టులు బోధించే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. విద్యార్థులకు తక్షణమే పాఠ్య పుస్తకాలు, యూనిఫాం అందించాలని డిమాండ్ చేశారు. హాస్టళ్లలో నాణ్యమైన భోజనం అందించాలని , మరుగుదొడ్లు శుభ్రపరిచి, డోర్లు ఏర్పాటు చేయాలని  అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు , జిల్లా ఉపాధ్యక్షులు గుడిసెల రమేష్ గౌడ్ దుప్పటి పల్లి మురళి, జిల్లా కార్యదర్శి వాయిల రాజ్ కుమార్, విద్యార్థి సంఘం అధ్యక్షులు నారోజు రాకేష్ మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు దేవరకొండ సంతోషి లక్ష్మి , పోకల విజయ్ గంగిపల్లి సతీష్ కట్ట సంజీవ్ శంకర్.

# ఆరు మాసాల్లో 50పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులు పూర్తి చేస్తాం

**జనసైన్యం సిటి**



రాజన్న సిరిసిల్ల జిల్లాలోనే పెద్ద మండలము ఇల్లంతకుంట మండలము ఈ మండలానికి వైద్య ఆరోగ్య సమస్యలు ప్రజలకు ఉండకూడాదని ఆలోచనతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ మండలానికి ప్రజల అవసరాల దృశ్య 50పడకల ఆసుపత్రి నీ 12 కోట్ల రూపాయల తో మంజూరు చేసి ఇది వరకు ఉన్న ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలోనే నూతనంగా పనులు కొన్ని నెలల ముందు ప్రారంభించడం జరిగింది .ప్రజలు వైద్య సౌకర్యాల దృశ్య సివిల్ ఇంజనీర్ శంకరయ్య గారు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఉద్దేశంతో పనులు వేగవంతం చేయడం జరుగుతుంది అని ఇంకో ఆరు నెలలు వరకు పూర్తి చేసి 50పడకల ప్రభుత్వ ఆసుపత్రి నీ ఇల్లంతకుంట మండల ప్రజలకు ప్రభుత్వ ఆరోగ్య సేవలు అందుబాటులోకి తీసుకు రావడం జరుగుతుంది అని ఆయన అన్నారు...

# విద్యార్థి దశలో చట్టాలపై అవగాహన అవసరం



**జనసైన్యం సిటి**

తిమ్మాపూర్ గ్రామము లోని మహాత్మ జ్యోతి బా పూలే (బాలికల) కళాశాల లో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి కే రాణి ఆదేశాలకు అనుగుణంగా జూనియర్ సివిల్ జడ్జిలు బానోత్ రాజేశ్వర్, దామెర్ల ప్రీతి కళాశాలను సందర్శించి భారత రాజ్యాంగం బాలికలకు కల్పిస్తున్న హక్కులు మరియు విధులు గురించి తెలియజేశారు, సమాజంలో సమానత్వం గురించి మరియు మనల్ని మనం రక్షించుకోవడానికి ఏర్పాటు చేసుకున్నదే చట్టము అని ఆ చట్టం గురించి తెలుసుకోవాల్సిన బాధ్యత విద్యార్థి దశలో ముఖ్యమైనది అని తెలియజేశారు. ఈ సందర్భంగా పలు చట్టాలపై అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా కళాశాల లో అందుతున్న సౌకర్యాల గురించి తనిఖీ చేశారు ఇట్టి కార్యక్రమంలో ఎలాంటి న్యాయపరమైన సహాయాన్ని అందించడానికైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి భానోత్ రాజేశ్వర్ తో పాటు అదనపు జూనియర్ సివిల్ జడ్జి దామెర్ల ప్రీతి, లీగల్ ఏ డిఫెన్స్ కౌన్సిల్స్ తణుకు మహేష్, శ్రీపతి భావన, ఎల్ ఎం డి కాలనీ పోలీస్ స్టేషన్ సిఐ రమేష్, కళాశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత మరియు బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మెట్పల్లి సింగిల్ విండో చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన గాజుల మహేష్



శంకరపట్నం: జన సైన్యం

శంకరపట్నం మండలంలోని గద్దపాక సొసైటీ అధ్యక్షులు శ్రీ గోపాగోని బస్వయ్య గౌడ్ , తాడికల్ సొసైటీ అధ్యక్షులు శ్రీ కిసరా సంపత్ , మెట్‌పల్లి సొసైటీ అధ్యక్షులు శ్రీ గాజుల మహేష్ క్యాంపు కార్యాలయంలో మానకొండూర్ ఎమ్మెల్యే శ్రీ కవ్వంపల్లి సత్యనారాయణని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులకు ఎమ్మెల్యే హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తూ సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, మాజీ జడ్పీటీసీ శ్రీ బత్తిని శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# స్వామి వివేకానంద యువతకు ఆదర్శం




**స్వామి వివేకానంద యువతకు ఆదర్శం మని రాష్ట్ర ఉత్తమ యువజన అవార్డు గ్రహీత సత్తినేని శ్రీనివాస్ అన్నారు. స్వామి వివేకానంద వర్ధంతి ని పురస్కరించుకొని తెలంగాణ యువజన సమితి ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ కార్ఖానా గడ్డ లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ యువజన అవార్డు గ్రహీత సత్తినేని శ్రీనివాస్ మాట్లాడుతూ యువత సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని అన్నారు. దేశానికి యువత వెన్నెముక అని యువత తలుచుకుంటే సాధించనది ఏమి లేదని, యువత చేతులోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. స్వామి వివేకానందుని ఆశయాలను ఆదర్శాలను యువత మరువ రాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ వి.వరలక్ష్మి, కోఆర్డినేటర్ డాక్టర్ మనోజ్ కుమార్ తెలంగాణ యువజన సమితి ప్రధాన కార్యదర్శి జక్కాని సాయిరాం, ఉపాధ్యక్షులు మహమ్మద్ సమీర్ లు పాల్గొన్నారు.**

# వృత్తి ఉద్యోగాలు మాత్రమే జీవితం కాదు !

## (05 జూలై "జాతీయ వర్క్‌హాలిక్స్ దినం" సందర్భంగా)

**డాక్టర్ : బుర్ర మధుసూదన్ రెడ్డి**



కొందరు వృత్తి సంబంధ పనుల్లో తనమునకలై, తమ వ్యక్తిగత పనులనే కాదు తమ కుటుంబాలను కూడా నిర్లక్ష్యం చేస్తూ పని రాక్షసులుగా పిలువబడుతూనే అనేక ఇతర సమస్యలను కూడా ఎదుర్కొంటారు. ఇలాంటి అతిగా పని చేసే వారిని మనం సాధారణంగా పని రాక్షసులుగా పిలుస్తాం. అధిక సమయం వృత్తి లేదా ఉద్యోగ ఉపాధులకే కేటాయిస్తూ, తమను తాము మరిచిపోయి పలు అనారోగ్య సమస్యలకు కూడా లోనవుతున్నారు. వీరిని 'వర్క్‌హాలిక్స్' అని పిలవడం పరిపాటిగా మారింది. 'వర్క్', 'ఆల్కహాల్' అను పదాల కలయికతో ఏర్పడిన 'వర్క్‌హాలిక్స్' గుణం కలిగి ఉన్న వ్యక్తులు వృత్తి ఉద్యోగ ఉపాధుల పనిల్లో మాత్రమే మునిగిపోయి తనను తాను మరిచి పోయి, కుటుంబాన్ని నిర్లక్ష్యం చేసి, తమ వ్యక్తిగత జీవితాలకు సహితం దూరమై తమ తమ జీవితాలను దుర్భరంగా మార్చుకుంటూ, అనారోగ్యాల బారిన పడడం చూస్తున్నాం. వృత్తికి సంబంధించిన పనులను చేయాలి కాని వ్యక్తిగత జీవితానికి, కుటుంబ సభ్యులకు కూడా తగిన సమయం కూడా కేటాయిస్తూ సమతుల్యతలను సాధించడమే అసలైన జీవన మాధుర్యమని తెలుసుకోవాలి.

**జాతీయ వర్క్‌హాలిక్స్ దినం-2026 ఇతివృత్తం :**

పనికి అనవసర అధిక సమయాలను కేటాయించడం, పని గంటలను మరిచి పనిలో మునిగి పోవడం లాంటి గుణాలు తమ జీవితాలను దుఃఖముతో చేస్తాయని అవగాహన పర్చడానికి ప్రతి ఏట 05 జూలైన ప్రపంచ దేశాలు "జాతీయ వర్క్‌హాలిక్స్ దినం" లేదా "జాతీయ అతిగా పని చేసే వారి దినం"గా పాటిస్తారు. 2026 జాతీయ వర్క్‌హాలిక్స్ దినోత్సవం ఇతివృత్తంగా "పనితో పాటు వ్యక్తిగత జీవితం సమతుల్యత అవగాహన" అనబడే అంశం తీసుకుని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇలాంటి లక్షణాలు కలిగిన వ్యక్తులు తమకు కేటాయించిన సమయంలో మాత్రమే పని చేస్తూ, వ్యక్తిగత జీవితాలతో పాటు కుటుంబాలకు తగు సమయాన్ని కేటాయిస్తూ జీవితంలో పనికి, ఇతర అంశాలకు సమతుల్యత సాధిస్తూ, సంతోష ఆరోగ్యకర జీవితాలను గడపడానికి ప్రయత్నాలు మొదలు పెట్టాలి. మన పనులను ప్రాధాన్యతాక్రమంలో నిర్ణయించుకొని అన్నింటికీ తగిన సమయం కేటాయించాలి. మనం వృత్తి పనులు చేయడానికి మాత్రమే కాదని గమనించాలి.

**ఓవర్ టైమ్ పనిలోనే మునిగితే జరిగే అనర్థాలు:**

మనకంటూ ఒక వ్యక్తిగత జీవితం ఉంది. మనకు కూడా అభిరుచులు ఉంటాయి. మనకు కూడా అందరితో కలిసి ఆనందంగా జీవించాలని ఉంటుంది. అభిరుచులను తీర్చుకోవాలని ఉంటుంది. మన కుటుంబాన్ని, సంతానాన్ని ఉన్నత స్థాయికి చేర్చాలని కూడా ఉంటుంది. జీవనోపాధికి ఏదో ఒక వృత్తిని ఎంచుకుంటాం. దాని నుంచి లభించే జీతంతో మనదైన జీవితాలను గడుపుతాం. జీతం మాత్రమే జీవితం కాదని తెలుసుకోవాలి. వృత్తి పనుల్లో అధిక సమయం కేటాయించడం ఉత్తమం కాదు. మనకు కేటాయించిన దాదాపు 8 గంటల సమయంలో మాత్రమే ఏకాగ్రతతో పని చేయాలి, ఉత్తమ ఫలితాలను సాధించాలి. అధిక సమయం పని చేస్తే ఏకాగ్రత లోపించి తక్కువ ఫలితాలు లేదా ఎక్కువ తప్పులు జరుగుతాయి. దీనితో మానసిక ఒత్తిడి, ఆందోళన, నిరాశ, నిద్రలేమి, అలసట, తలనొప్పి లాంటివి ఆవహిస్తాయి. అనారోగ్యం మనల్ని ఆక్రమిస్తుంది. ఓవర్ వర్క్ మనశ్శాంతిని హరిస్తుంది. సంస్థలో చెడ్డ పేరు తెస్తుంది.

మనం వృత్తిలో పని గంటలను పాటిద్దాం. సహచర ఉద్యోగులతో సరదాగా కలిసి పని చేద్దాం, పనితో ఏకాగ్రతను పెంచుకుంటూ సాఫల్యత సాదిద్దాం. సమయానుకూలంగా కుటుంబంతో కలిసి వినోదాలు, విందులు, యాత్రలకు ప్రణాళికలు వేద్దాం. జీవితాన్ని సమతుల్యతతో సంతోషాలు నిండిన మహాభాగ్యంగా మలుచుకుందాం. మన ఆరోగ్యం మన చేతుల్లో ఉందని తెలుసుకుందాం. ఆరోగ్యానికి కొంత సమయాన్ని పెట్టుబడిగా పెడదాం. ఆరోగ్యం ఉంటేనే వృత్తి ఉద్యోగాలని తెలుసుకుందాం. వర్క్-లైఫ్‌ను బ్యాలెన్స్ చేసుకుంటూ ఆనంద సుగంధాలతో జీవితాలను కొనసాగిద్దాం. అందరూ మెచ్చే విధంగా జీవనశైలినా మార్చుకుందాం.

# యువత ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించుట కొరకు సాధన చేయాలి




**జనసైన్యం సిటి**

దేశ ఔన్నత్యాన్ని నలు దిశల చాటి చెప్పిన యువకిశోరం స్వామి వివేకానంద అని, యువత ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించుట కొరకు సాధన చేయాలి అని రామడుగు మండల తహసిల్దార్ దాసరి రాజమల్లు పేర్కొన్నారు .

జాతియ యువజన అవార్డు గ్రహిత అలువాల విష్ణు ఆధ్వర్యంలో ఉదయం రామడుగు మండలం వెదిరే ఎక్స్ రోడ్ వద్ద స్వామి వివేకానంద వర్ధంతిని పురస్కరించుకొని స్వామి వివేకానంద విగ్రహానికి ప్రజాప్రతినిధులు, అధికారులు,యువకులు , ప్రజలు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది..అనంతరం తహసిల్దార్ దాసరి రాజమల్లు మాట్లాడుతూ యువత సన్మార్గంలో ప్రయాణించాలని కోరారు. స్వామి వివేకానందుడు కేవలం కొన్ని సంవత్సరాలు మాత్రమే బ్రతికిన ఆయనను నేడు మనం కూడా ఆదర్శంగా తీసుకుంటున్నామంటే కారణం ఆయన యొక్క దార్శనికతనే ముఖ్య కారణమని అన్నారు.. సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షులు ఉప్పుల అంజనీ ప్రసాద్, రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజీ హరీష్ లు మాట్లాడుతూ విశ్వమంతా ఆధ్యాత్మిక వివేకానంద చేరపలేని జ్ఞానపున్నందా విశ్వమంతా భారతీయ విలువల పంట వ్యక్తిత్వ వికాస ఋషి వివేకానంద పడి లేచే కెరటాన్ని ఆదర్శంగా చూడమని మందలో ఒక్కడివి కాక వందలో ఒకరివి కమ్మని అన్నారు. ప్రభుత్వం స్వామి వివేకానంద జయంతి వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించే విధంగా ఎమ్మెల్యే దృష్టికి మరియు మంత్రుల దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. జిల్లా యువజన సంఘాల సమితి అధ్యక్షులు, రేవెల్లి గ్రామ సర్పంచ్ బంధరపు అజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ వ్యక్తిత్వం కోల్పోతే సర్వస్వం కోల్పోతామని అన్నార్థులు అనాధలు అవనిపై ఉండద్దని ఈ భూవిపై ఆకలితో కుక్క కూడా చావద్దని ఇనుప కండరాలు ఉక్కు నరాలు ఉన్న యువకులని వజ్రమంటి మనసు ఉన్న భరతమాత పుత్రులు ఈ దేశ తలరాతను మారుస్తానన్న స్వామి వివేకానంద ఆలోచనలతో నేటి యువత ముందుకు సాగాలని అన్నారు .

జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే స్పందించి తెలంగాణకు నూతన యువజన విధానాన్ని ప్రకటించి, యువజన సంఘాల బలోపేతానికి కృషి చేస్తూ, స్వామి వివేకానంద జయంతి వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శనిగరపు అంజన్ కుమార్, ఎంపీడీవో సంగీ రాజేశ్వరి, ఏపీఎం జ్యోతి, ఉప సర్పంచులు రాజిరెడ్డి, కటకం మనీష్, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ , పంచాయతీ కారోబార్ పన్యాల అశోక్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు కొడిమ్యాల రాజేశం, నేరెళ్ల మారుతి గౌడ్, యువజన సంఘాల నాయకులు కొలిపాక కమలాకర్, అలువాల శంకర్, జవ్వాజి అజయ్, కొల్లూరి అనిల్, కిరణ్ తేజ, కోలిపాక ప్రవీణ్, గడ్డం అంజయ్య, నల్ల శ్రీనివాస్, కె.కమలాకర్, కొలిపాక కార్తీక్, దాసరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి వర్గం బాధ్యతల నిరాకరణ - జన్-జీ యువత “కొత్త లాజిక్”



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్

ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో ఓ సరళమైన, గాఢమైన అర్థాన్ని కలిగి ఉన్న మీమ్ వైరల్ అవుతోంది. అందులో కేంద్ర ప్రభుత్వంలోని ముగ్గురు కీలక మంత్రుల చిత్రాలను ఉంచి, వారి శాఖల్లో జరుగుతున్న వైఫల్యాలకు వారు బాధ్యత వహించడం లేదని ఆరోపించారు. ఆర్థిక మంత్రి ద్రవ్యోల్బణానికి బాధ్యులేనని, విద్యా మంత్రి పేపర్ లీక్‌లకు బాధ్యులేనని, విదేశాంగ మంత్రి విఫలమైన విదేశాంగ విధానానికి బాధ్యులేనని తెలుపుతూ “కొత్త భారత్ లాజిక్” అనే క్యాప్షన్ పెట్టారు. ఈ “కొత్త భారత్ లాజిక్” పాలకుల అహంభావాన్ని, ప్రజాస్వామ్యబద్ధమైన బాధ్యతల పట్ల వారికున్న నిర్లక్ష్యాన్ని తెరపైకి తెస్తోంది. ఎన్నికల్లో గెలిచిన అనంతరం, ప్రభుత్వం యొక్క ప్రతి మంత్రి తన శాఖలో సంభవించే అసమర్థతను తోసిపుచ్చి, ప్రజలు అనుభవిస్తున్న బాధను పట్టించుకోని దృక్పథం, దేశ రాజకీయ సంస్కృతిగా దిగజారి పోతున్నదనే విమర్శలకు బలాన్ని చేకూరుస్తుంది.

ద్రవ్యోల్బణం, ఆర్థిక మాంద్యం నేపథ్యంలో దేశ ఆర్థిక వ్యవస్థ ఒక కీలక ఘట్టంలో ఉంది. గత దశాబ్దం క్రితం అమెరికా డాలర్తో పోలిస్తే భారత రూపాయి విలువ 60-65 స్థాయిలో ఉండగా, నేడు అది 83 రూపాయల దాటి, నానాటికీ పతనం అవుతోంది. ఈ రూపాయి క్షీణత దేశాంతర దిగుమతుల ఖర్చును పెంచి, పెట్రోలియం, ఇతర నిత్యావసర వస్తువుల ధరలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతోంది. కేంద్రం ‘మేక్ ఇన్ ఇండియా’ నినాదాలతో ఎగుమతులను ప్రోత్సహించాలని ప్రయత్నిస్తున్నా, గ్లోబల్ సరఫరా గొలుసుల ఒడిదుడుకులు, దేశీయ పరిశ్రమల అభివృద్ధిలో వెనుకబాటు కారణంగా పరిస్థితి ప్రతికూలంగానే ఉంది. ఆర్థిక మంత్రి ప్రతి ఏడాది బడ్జెట్ ను ఎంత అద్భుతంగా ప్రదర్శించినా, వీధుల్లో అమ్మే పాలు,పండ్లు, ఉప్పు,పప్పు, వంటి నూనె, కూరగాయల ధరలు పెరిగినప్పుడు పేద, మధ్యతరగతి కుటుంబాలు భరించాల్సిన ఆర్థిక భారాన్ని గురించి ఆమె బడ్జెట్ ప్రసంగాలు గుర్తించడం లేదు. ద్రవ్యోల్బణం యొక్క సూక్ష్మ డేటాను ఆమె సమర్థవంతంగా చూపించినా, దాని వాస్తవ ప్రభావం ప్రజల జీవన ప్రమాణాలపై పడిన తీవ్రమైన ఒత్తిడిని విస్మరించలేము.

ఇక విద్యా రంగం, యువత సంక్షోభం మాటకొస్తే పరిస్థితి మరింత బాధాకరం. రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలు, యుపిఎస్సి, జేఈఈ, నీట్ వంటి జాతీయస్థాయి పరీక్షల్లో పేపర్ లీక్‌లు అసాధారణమైన ఘటనలుగా మారిపోయాయి. లక్షలాది మంది యువకులు సంవత్సరాల తపనతో, ఆశలతో పరీక్షలు రాస్తే, ఆ ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యి, మళ్లీ పరీక్షలు రద్దవడం వారి కలలను పిండిచేస్తోంది. ఈ సమస్యను పరిష్కరించడానికి విద్యా మంత్రిత్వ శాఖ చట్టాన్ని తీసుకొచ్చినా, అది కేవలం ఒక రియాక్టివ్ స్టెప్ మాత్రమే. సాంకేతిక లోపాలను సరిచేసి, పారదర్శకతను తీసుకురావడానికి చేసే నిజమైన సంస్కరణలు జరగలేదు. పేపర్ లీక్‌లకు ఎవరు బాధ్యులు? ఆ ప్రశ్నకు నిర్దిష్ట సమాధానం లేదు. ఈ పరిస్థితుల నేపథ్యంలో, దేశంలో నిరుద్యోగ సమస్య కూడా కొనసాగుతోంది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) యొక్క సర్వేలలో కూడా నిరుద్యోగం రేటు ఆందోళనకరంగా ఉండటం గమనార్హం. అత్యంత విద్యావంతులైన యువత కూడా తగిన ఉపాధి లేక గుర్తింపు కోల్పోతున్న కథనాలు ఈ రోజు దేశంలో సర్వసాధారణం.




విదేశాంగ విధానాల విషయానికి వస్తే, అంతర్జాతీయ రంగంలో భారత్ ఇటీవలి కాలంలో గణనీయమైన ప్రగతిని సాధించింది. జీ20 సదస్సు విజయవంతం, రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో సమతుల్య వైఖరి వంటి అంశాల ద్వారా విదేశాంగ మంత్రి ప్రశంసలు పొందినా, మా పొరుగు దేశాలతో సంబంధాల పరిస్థితి మాత్రం ఆందోళనకరంగా ఉంది. చైనాతో సరిహద్దులో రెండేళ్లుగా ఎలాంటి పరిష్కారం కుదరకపోవడం, మాల్దీవ్స్ వంటి చిన్న దేశాలతో ఏర్పడిన రాజకీయ అగాధం, పాకిస్తాన్ తో ఉన్న సంబంధాల్లో శత్రు పూర్వక పరిస్థితి, భారత్ తన “ఇరుగు, పొరుగు దేశాలతో ఉన్న సంబంధాలు కూడా గతంలో కంటే క్షీణించాయి. ఈ సంఘటనలు మొదట” (నైబర్ హుడ్ ) విధానాన్ని విఫలమయ్యేలా చేస్తున్నాయి. ఈ అంశాల విషయంలో విదేశాంగ మంత్రికి బాధ్యత లేదనడం లోకాన్ని మోసం చేయడమే. మంత్రిత్వ శాఖకు ఒక దిశానిర్దేశం చేయడం, ప్రజలకు సమాధానం ఇవ్వడం ఆయన కర్తవ్యం. కానీ పేరు ప్రఖ్యాతుల గొప్పల ప్రచారం వెనుక రాజకీయ వైఫల్యాలను కప్పిపుచ్చడం జరుగుతోంది. ఈ “కొత్త భారత్ లాజిక్” లో ప్రధానంగా చర్చించాల్సిన అంశం ఏమిటంటే, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ యొక్క మౌనం. విపక్షాలు పేపర్ లీక్‌లు, రైతుల ఆందోళనలు, కార్మికుల ఉపాధి సమస్యలు, ఆరోగ్య రంగ సంక్షోభం, ఆర్థిక పతనం వంటి అంశాలను పార్లమెంటులో లేవనెత్తినప్పుడు, ప్రభుత్వం యొక్క చురుకైన పాత్ర కనిపించడం లేదు. ప్రశ్నలు తప్పించుకొనే ధోరణి సర్వత్రా కనిపిస్తుంది. ఇవన్నీ ఎందుకు జరుగుతున్నాయి అనేదానికి ప్రధాని ఎటువంటి సమాధానం ఇవ్వట్లేదు. ప్రజలు గత 12 ఏళ్లుగా ఒకే రకమైన సమస్యలతో బాధలు పడుతున్నారు. ఈ సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం ఎటువంటి ఉత్సాహం , స్థిర సంకల్పాన్ని చూపడం లేదని ప్రజల అభిప్రాయం. రైతులు తమ పంటలకు కనీస మద్దతు ధర (మినిమం సపోర్ట్ ప్రైజ్ )(ఎంఎస్ పీ) కోసం ఎదురు చూస్తూ, రాజధానిలో నిరసనలు చేస్తుంటే, ప్రభుత్వం ఎటువంటి స్పందన ఇవ్వట్లేదు. ఆర్థిక సంక్షోభం నడుమ రైతు ఆత్మహత్యలు కూడా పెరుగుతున్నాయనే ఆందోళన ఉంది.

విద్యార్థుల నుండి కార్మికుల వరకు, దేశాన్ని నడిపించే ప్రతి వర్గాన్ని విస్మరిస్తూ, స్థూల ఆర్థిక డేటా మరియు దేశ అంతర్జాతీయ ఖ్యాతి గురించి మాత్రమే మాట్లాడే ప్రచార యంత్రాంగాన్ని సృష్టించారు.

అంతిమంగా, ఈ విశ్లేషణ ప్రజాస్వామ్య పాలనలో ఉండే ఒక ప్రాథమిక లోపాన్ని ఎత్తి చూపుతుంది. అధికారం అలాగే బాధ్యత అనేవి ఒకే నాణేనికి రెండు వైపులా ఉన్న ఇరు పార్శ్వాలు. ప్రభుత్వంలోని మంత్రులు అధికారాన్ని మాత్రమే ఆస్వాదించి, వైఫల్యాలను తోసిపుచ్చినప్పుడు, ఆ పాలనపై ప్రజలకు నమ్మకం కోల్పోతారు. ప్రధాని మోదీ గత దశాబ్దంలో మార్కెట్ యొక్క ఎత్తులను, దేశ అంతర్జాతీయ గుర్తింపును పెంచినా, ఆయన విదేశీ ప్రయాణాలు ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకురాలేదు. ద్రవ్యోల్బణం, రూపాయి విలువ పతనం, పేపర్ లీక్‌లు, నిరుద్యోగం, రైతు సమస్యలు ఒక్కటొక్కటిగా తీవ్రంగా విఫలమైనప్పుడు, “కొత్త భారత్” అనే నినాదం ప్రజల కళ్లలో కేవలం ప్రభుత్వ ప్రచార ప్రచారంగానే మిగిలిపోతుంది.

ఇటువంటి బాధ్యతా రహిత రాజకీయ నైతికత ఎప్పటికీ దేశాన్ని అభివృద్ధి వైపు నడిపించలేదు.

నిజమైన పరిష్కారం మంత్రులకు బాధ్యతలు అప్పగించడంలో కాదు, వారికి జవాబుదారీతనం తప్పనిసరి చేయడంలో ఉంది. ఈ సంక్షోభం నుండి బయటపడాలంటే, ప్రభుత్వం మౌనాన్ని విడిచి, తప్పులను ఒప్పుకుని, వాటిని సరిచేసే ప్రయత్నాలలో నిమగ్నం కావాలి. లేకపోతే, ‘కొత్త భారత్’ కల ఒక కలగానే మిగిలిపోయి, నిజమైన బాధ్యత లేని రాజకీయాలు ప్రజాస్వామ్యాన్ని మళ్లీ తీవ్ర సంక్షోభం వైపు నడిపిస్తాయని చెప్పక తప్పదు.



# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త




బ్యాడ్మింటన్ . టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు రంగంలో ఆసక్తిగలవారికి గంటకు 300 రూపాయల చొప్పున కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు ఇవ్వబడును. ముందస్తు బుకింగ్ చేసుకున్న వారికి ఇవ్వబడును

బుకింగ్ చేసుకోవాల్సిన ఫోన్ నెంబర్ 9246966660



**ఆట వేళలు**

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు






మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

**ఆట వేళలు**

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660









# జనచిత్రం

# మాట తప్పని.. మడమ తిప్పని మన్నెంపల్లి సర్పంచ్!



**జనసైన్యం సిటి**

తిమ్మాపూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు, మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత అనిల్‌గౌడ్ మాట తప్పని.. మడమ తిప్పని సర్పంచ్‌గా కీర్తి గఢించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆడపిల్ల పెళ్లికి మేనమామ కట్నం కర్యాక్రమం ప్రారంభించారు. ఇప్పటికే గ్రామంలో ఇటీవల ఇద్దరు ఆడబిడ్డల పెళ్లికి తాజాగా మరొకరికి రూ.5,016 కట్నంగా అదించారు. తాజాగా గ్రామానికి చెందిన మచ్చ శారద -- కొమురయ్య దంపతుల కూతురు మచ్చ రవళి వివాహం శుక్రవారం జరిగింది. ఈ పెళ్లికి హాజరైన సునీత అనిల్‌గౌడ్ పొన్నం కానుకగా రూ.5,016 నగదు అందించారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట నిలుపుకున్న తీరును గ్రామస్తులు, పెళ్లికి వచ్చిన బంధువులు ప్రశంసించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు బొజ్జ శ్రీనివాస్, దరిపల్లి రమేష్, బౌతు గంగాధర్, అక్కపల్లి కొమురయ్య, కామెర సంపత్,దుర్గం జంపయ్య, తాళ్లపల్లి భూమలింగు,తదితరులు పాల్గొన్నారు.

# పంబాల కులస్తులకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు వెంటనే ఇవ్వాలి



శంకరపట్నం :జనసైన్యం

పంబాల కులస్తులకు ఎస్సీ గ్రూప్ వన్ కుల ధ్రువీకరణ పత్రాలు వెంటనే ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి పంబాల కుల ఐక్యవేదిక జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రౌతు అనిల్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలో శనివారం నాడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. పంబాల కులస్తులను వర్గీకరణ కింద జీవో సైతం జారీ చేసిందని అసెంబ్లీలో పంబాల కులాన్ని ఎస్సీ జాబితాలో చేర్చిందని ఆయన తెలిపారు. గత సంవత్సరం నుండి కుల ధ్రువీకరణ పత్రాల కొరకు విద్యార్థులు, నిరుద్యోగ యువత కాళ్లకు చెప్పులు అడిగేలా తిరుగుతున్నారని ఆయన అన్నారు. ఇంతకుముందు మాల కులం కింద సర్టిఫికేట్ పంబాల కులస్తులకు ఇచ్చినారని ప్రస్తుతం ఆ సర్టిఫికెట్లను ప్రభుత్వానికి వాపసు చేసినామని అనిల్ వివరించారు. పంబాల ఏసీ కులం సర్టిఫికెట్లు సిద్దిపేట మెదక్ కామారెడ్డి హైదరాబాద్ తదితర జిల్లాల్లో ధ్రువపత్రాలు ఇచ్చినారని ఆయన తెలిపారు. కేవలం కరీంనగర్ జిల్లాలోనే ఇవ్వడం లేదని ఆయన విమర్శించారు. తాము ఎల్లమ్మ పోచమ్మ పెద్దమ్మ మైసమ్మ తదితర గ్రామదేవతలను పూజిస్తామని ఆయన అన్నారు. శృతి, జెముడికే, పంబజోడు తాళాలు పలక ఉపయోగిస్తామని ఆయన చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో దొబ్బల రాజు, గొట్టె అక్షిత్ కొరిమి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందుర్తిలో మెగా ఉచిత వైద్య శిబిరం



**జనసైన్యం సిటి**

పరికిపశీడ్ల నరహరి IAS ఆదేశాల మేరకు శనివారం రోజున ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సివిఎం హాస్పిటల్ కరీంనగర్ వారి సౌజన్యంతో చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో ఉచిత వైద్య శిబి రం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. సుమారు 300 మందికి పైగా గ్రామ ప్రజలకు బిపి షుగర్ టెస్టులు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాక్సిడెంట్ల కాళ్లు విరిగినవారికి కృత్రిమ కాళ్లు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతపూల నరేందర్ ఉప సర్పంచ్ చింతపూల అనిల్ కొండాపూర్ మాజీ సర్పంచ్ వంగర మల్లేశం, వార్డ్ మెంబర్లు లావణ్య లక్ష్మణ్ కుమార్ కిరణ్ లక్ష్మి పూజ తిరుపతి విజయ్ అనిల్ పంచాయతీ కార్యదర్శి స్వర్ణలత లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదే రఘునాథ్ రెడ్డి విష్ణు గౌరీ శంకర్ ఆలయ ఫౌండేషన్ అడిషనల్ సీఈవో మిట్టపల్లి రాజేంద్ర కుమార్ ఉమేష్ రామంచ తిరుపతి కోలుగూరి వెంకటేష్ అలాగే సివిఎం హాస్పిటల్ చైర్మన్ బాట్ల శ్రీధర్ ఎండి.ఫిజిషియన్.బాట్ల సునీత సైకాలజిస్ట్. బచ్చు అనుదీప్ ఆర్థోపెటిక్. శ్రీధర్ రెడ్డి మార్కెటింగ్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ చింత పూల నరేందర్ ఆలయ ఫౌండేషన్ చైర్మన్ నరహరి ఐఏఎస్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..

# వింధ్యా వ్యాలీ విద్యార్థుల రోడ్డుభద్రత అవగాహన ర్యాలీ.






**జనసైన్యం సిటి**

రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని వింధ్య వ్యాలీ ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం వినూత్నంగా ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. విద్యార్థులు పాఠశాల ప్రధాన ద్వారం వద్ద నిలబడి పాఠశాలకు వచ్చే తల్లిదండ్రులకు, వాహనదారులకు, చుట్టుపక్కల ప్రజలకు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం ఆవశ్యకతను వివరించారు. ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని అతివేగం వలన జరిగే ప్రమాదాల గురించి వివరించారు. అలాగే ఎస్ ఆర్ ఆర్ పీజీ కళాశాల ఎదుట ఉన్న ట్రాఫిక్ కూడలిలో ట్రాఫిక్ పోలీసుల సహకారంతో ప్ల కార్డులు ప్రదర్శిస్తూ రోడ్డు భద్రత పై నినాదాలు చేశారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించరాదని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీస్ అధికారులు మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని, ట్రాఫిక్ నియమాలను పాటించడం తో ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రామవరం లక్ష్మీ ప్రకాష్ రావు, మేనేజింగ్ డైరెక్టర్ రామవరం పృథ్వీరావు, ప్రిన్సిపాల్ జి ప్రశాంత్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# నరేంద్ర వివేక కేశవ-మాధవ ప్రతిభా పురస్కారాల అందజేత



**జనసైన్యం సిటి**

శ్రీ సరస్వతీ శిశు మందిర్, కరింనగర్ లో నరేంద్ర వివేక కేశవ-మాధవ ప్రతిభా పురస్కారాల అందజేత .

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది సందర్భంగా శ్రీ రామభక్తుడైన కొమ్మర చంద్రశేఖర్ రెడ్డి పూర్వవిద్యార్థి సంకల్పించిన విధంగా నరేంద్ర-వివేక కేశవ-మాధవ ప్రతిభా పురస్కారాలను, శ్రీ సరస్వతీ శిశు మందిర్, కరింనగర్ లో గత సంవత్సరం నుండి ఇవ్వడం జరుగుతుంది .

వీటిని ప్రతి ఏడాదీ జూలై 4 వ తేదీన స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని మరియు స్వామి వివేకానంద మహాసమాధి దినాన్ని పురస్కరించుకొని స్కూల్ లో నిర్వహించే సభలో అందచేస్తారు.

ఈ పురస్కారాల వివరాలు:

ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు క్లాస్ లో మొదటి ర్యాంకు సాధించిన ప్రతి విద్యార్థికి 1,116 రూపాయలను, రెండవ ర్యాంకు సాధించిన ప్రతి విద్యార్థికి 816 రూపాయలను, మూడవ ర్యాంకు సాధించిన ప్రతి విద్యార్థికి 616 రూపాయలను మరియు మెరిట్ సర్టిఫికెట్లను అందచేయడం జరిగింది .ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు క్లాస్ లో మొదటి ర్యాంకు సాధించిన ప్రతి విద్యార్థికి 2,116 రూపాయలను, రెండవ ర్యాంకు సాధించిన ప్రతి విద్యార్థికి 1,516 రూపాయలను, మూడవ ర్యాంకు సాధించిన ప్రతి విద్యార్థికి 1,316 రూపాయలను మరియు మెరిట్ సర్టిఫికెట్లను అందచేసారు. పురస్కార గ్రహీతలకు జీవితాంతం స్ఫూర్తినిచ్చే విధంగా ప్రతి సర్టిఫికెట్ పైనా ‘»Arise! Awake! Stop not till the goal is reached అనే స్వామి వివేకానంద సూక్తిని ముద్రించారు. ఇంకా సరస్వతీ మాత, స్వామి వివేకానంద, ఆరెస్సెస్ వ్యవస్థాపకులైన పరమపూజ్య డాక్టర్ కేశవ బలిరాం హెడ్గెవార్ జీ, ఆరెస్సెస్ రెండవ సర్ సంఘ చాలక్ ఐన పరమ పూజ్య మాధవ సదాశివ గోల్వల్కర్ జీ ల చిత్రాలను ముద్రించడం జరిగింది. ముఖ్య వక్త గా C.A నిరంజన చారి అల్లూరి సీతారాములు గొప్పతనాన్ని గూర్చి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి, కొమ్మెర ప్రవీణ్ కుమార్ రెడ్డి, కోల రామచంద్ర రెడ్డి, కొలుగూరి సదాశివ రెడ్డి, దేవరకొండ లక్ష్మణ్ మూర్తి, గుగ్గిళ్ల రమేష్, గుజ్జ శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్, ఆచార్యులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారని పాఠశాల ప్రధానచార్యులు మోర రణధీర్ తెలిపారు.

# బ్యాడ్మింటన్ ఆటపై పెరుగుతున్న క్రేజీ

డాక్టర్ : బుర్ర మధుసూదన్ రెడ్డి

98 ఏండ్ల క్రితం 05 జూలై 1934 రోజున "బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ (ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య)" ఏర్పడిన శుభ సందర్భానికి గుర్తుగా ప్రతి ఏట 05 జూలైన ప్రపంచవ్యాప్తంగా "ప్రపంచ బ్యాడ్మింటన్ దినోత్సవం" జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. ప్రపంచ బ్యాడ్మింటన్ దినం వేదికగా బ్యాడ్మింటన్ క్రీడను బాల్యం నుంచే ప్రోత్సహించడం, క్రీడాకారులను గౌరవించడం, ఆరోగ్యకర జీవనశైలిని పెంపొందించడం, రోజూ ఆడుకునే అలవాటు చేసుకోవడం, స్ఫూర్తిని రగిలించడం జరుగుతుంది. జిల్లా స్థాయి నుంచి ఒలంపిక్స్ వరకు బ్యాడ్మింటన్ క్రీడకు అధిక ప్రాధాన్యం ఇవ్వబడుతున్నది. ప్రపంచ బ్యాడ్మింటన్ దినం-2026 ఇతివృత్తంగా "రాకెట్ పైకి ఎత్తండి (రైజ్ ఏ రాకెట్)" అనే అంశాన్ని తీసుకున్నారు. షటిల్ కాక్, రాకెట్‌లే ప్రధాన క్రీడా వస్తువులుగా బ్యాడ్మింటన్ ఆట మనందరికీ చిరపరిచితమే.



## భారతంలో బ్యాడ్మింటన్ క్రీడ:




భారతంలో బ్యాడ్మింటన్ క్రీడకు బహుళ ఆదరణ లభించడంతో పాటు ఎందరో క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించడం అభినందనీయం. బ్రిటీష్ ప్రజలు తొలిసారి 1867లో బ్యాడ్మింటన్ క్రీడకు నియమనిబంధనలు రూపొందించారు. బ్యాడ్మింటన్ క్రీడల్లో పురుషులకు ధీటుగా మహిళలు కూడా పాల్గొనడం శుభ పరిణామం. 1934లో బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఏర్పడిన తర్వాత 1936లో ప్రతి ఏటా స్థానికం నుంచి జాతీయ అంతర్జాతీయ స్థాయి వరకు పోటీలను నిర్వహించడం జరుగుతోంది.

**భారత్‌లో ప్రపంచ ప్రఖ్యాత బ్యాడ్మింటన్ క్రీడాకారులు ప్రకాశ్ పడుకొనే, శ్రీకాంత్ కిదంబి, సైనా నెహవాల్, పుల్లెల గోపీచంద్, పి వి సింధు, లక్ష్య సేన్ లాంటి వారు ముందు వరుసలో ఉన్నారు.**

బ్యాడ్మింటన్ క్రీడకు చైనా, డెన్మార్క్, ఇండోనేసియా, మలేషియా, భారత్, దక్షిణ కొరియా, తైవాన్, జపాన్ లాంటి దేశాల్లో మంచి ఆదరణ కనిపిస్తోంది. బ్యాడ్మింటన్ క్రీడకు చైనా చిరునామాగా నిలవడం చూస్తున్నాం. ప్రపంచ స్థాయిలో అత్యంత ప్రజాదరణ పొందిన బ్యాడ్మింటన్ క్రీడను ఆడుదాం, పోటీల్లో పాల్గొందాం, ఆరోగ్యాన్ని పొందుదాం.

## మంచి బ్యాడ్మింటన్ క్రీడాకారుల తీర్చిదిద్దడమే మా లక్ష్యం

కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి 250 మందికి పైగా బ్యాడ్మింటన్ క్రీడాకారులను తీర్చిదిద్దామని గతంలో జరిగిన జిల్లా రాష్ట్ర ఈ పోటీలలో కరీంనగర్ జిల్లా లోని మాస్టర్ బ్యాడ్మింటన్ అకాడమీ నుంచి అనేకమంది క్రీడాకారులు వెళ్లి జిల్లా రాష్టస్థాయి పథకాలు సాధించారని మాస్టర్స్ బ్యాడ్మింటన్ అకాడమీ చైర్మన్ గుంటపల్లి స్వామి తెలిపారు.



## బ్యాడ్మింటన్ క్రీడాకారులకు అండగా ఉంటాను

కరీంనగర్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

కరీంనగర్ జిల్లాలోని బ్యాడ్మింటన్ క్రీడాకారులకు అండగా ఉంటానని కరీంనగర్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు బ్యాట్మెంటన్ దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్ లోని బ్యాడ్మింటన్ క్రీడాకారులను గత రెండు సంవత్సరాలుగా ప్రోత్సహిస్తున్నామని కరీంనగర్ జిల్లా నుంచి అనేకమంది బ్యాడ్మింటన్ క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నారు అని తెలిపారు.











# రన్నింగ్ కాలమ్



పుట్టుక పౌరసత్వానికి
అమెరికాలో మళ్ళీ పట్టం
కోర్టువారు కొట్టిపారేసిన
ట్రంపు వారి మూర్ఖచట్టం

తిమ్మిని బమ్మిని చేసేటి
తింగరి కోతి బుద్ధులు
ప్రపంచ పెద్దగా ఇంకా
చెబుతుంటారు సుద్దులు

-పెనుగొండ
బసవేశ్వర్..

# 16వ డివిజన్లో ఓటర్ల అవగాహన సదస్సు



**జనసైన్యం సిటి**
కరీంనగర్ నగరపాలక సంస్థ 16వ డివిజన్లో ఓటర్ అవగాహన సదస్సులో బిఎల్వోలు ఓటర్ వారాన్ని ఎలా నింపాలో ఎదవ డిజైన్ ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో 10 డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాధికార సమరభేరిని జయప్రదం చేయండి



జనసైన్యం సిటి

వేల సంవత్సరాలుగా దేశానికి సేవ చేస్తున్న ఉత్పత్తి కులాల ప్రజలకు రాజ్యాధికారమే లక్ష్యంగా ఈ నెల 5 న యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో ఏర్పాటు చేసిన రాజ్యాధికార సమరభేరి సభలో ఎస్సీ, ఎస్టీ, బి.సి మైనార్టీ ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమరభేరి గోడ పత్రికలను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. వేల సంవత్సరాలుగా దేశ ప్రజల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన మెజార్టీ ప్రజలకు రాజ్యాధికారం లేక, స్వాభిమానం లేక బానిసలుగా జీవనం ఎల్లదీస్తూ బతకలేక బలిదానాలు చేసుకుంటున్నారని, దోపిడి కులాల పార్టీల్లో బహుజన నాయకులు బానిసలుగా జీవిస్తున్నారని, స్వాతంత్రం వచ్చి 80 ఏండ్లు అయినా మెజార్టీ ప్రజలైన బి.సి లకు చట్టసభల్లో వాటా లేదని అలాంటి ప్రజల విముక్తి కోసం బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాటం చేస్తున్న తీన్మార్ మల్లన్న నాయకత్వంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో జరుగు రాజ్యాధికార పోరులో విద్యావంతులు, మేధావులు, విద్యార్థులు, మహిళలు, కార్మికులు, కర్షకులు, కవులు, కళాకారుల, ప్రజా సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, బి. సి సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే మాట్లాడుతూ బహుజన ప్రజలు కులాలకు, పార్టీలకు అతీతంగా రాజ్యాధికార సమరభేరి సభలో పాల్గొని విజయవంతం చేయాలని, ఎన్నో పోరాటాలకు పురుడు పోసిన నల్లగొండ జిల్లా భువనగిరి బహుజన రాజ్యాధికారానికి కూడా పురుడు పోయాలని, సర్దార్ సర్వాయి పాపన్న, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య లాంటి మహావీరులు యుద్ధం చేసిన నేలపై వారి స్ఫూర్తితో బహుజన రాజ్య స్థాపన కోసం శంఖారావం పూరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం అంటే టిడిపి ద్వారా కమ్మలను, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం అంటే టి ఆర్ ఎస్ ద్వారా వెలమలను గెలిపించి ఆధిపత్య దోపిడీ కులాలకు అధికారం అప్పజెప్పిన బి.సి ప్రజలు నేడు బి.సి రాజ్యాధికారం కోసం జరిగే పోరులో కీలకపాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాది రాచకొండ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బహుజన రాజ్యాధికారం కోసం బహుజనుల్లో ఎదిగిన న్యాయవాదులు, డాక్టర్లు, విద్యావంతులు పెద్ద ఎత్తున కదలిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ పి వరంగల్ జిల్లా అధ్యక్షులు పెండెల సంపత్, న్యాయవాది జె జె స్వామి, వివిధ ప్రజా సంఘాల నాయకులు చింతం లక్ష్మీనారాయణ, డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్, సూరం నిరంజన్, తాటికొండ సద్గుణ, ముత్తోజు పద్మ, జల్లెల కృష్ణమూర్తి, లక్ష్మణ్ గౌడ్, బూరు రవి, ఎన్ ఎస్ రాజు, బీస మహేష్, ప్రకాష్, ఎల్లస్వామి యాదవ్, జన్ను శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కుమారుడిని అభినందించిన శ్రీ జగన్నాథ రథయాత్ర ఉత్సవ కమిటీ సభ్యులు



జనసైన్యం సిటి

చక్కటి విద్యను అభ్యసించడం ద్వారా పుష్కలమైన అవకాశాలు ఉంటాయని మరియు సమాజంలో తగిన గుర్తింపు వస్తుందని శ్రీ జగన్నాథ రథయాత్ర ఉత్సవ కమిటీ సభ్యులు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారి నివాసంలో వారి కుమారుడు భారతదేశంలోని ప్రతిసాత్మక విద్యాసంస్థల్లో సీట్లు సాధించడం పట్ల అభినందిస్తూ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏకాగ్రత మరియు శ్రద్ధ తో విజయాలను సొంతం చేసుకోవచ్చని మరియు ఇతరులకు ఆదర్శంగా ఉండవచ్చని వారు అభిప్రాయపడ్డారు. విద్యార్థులు క్రమం తప్పకుండా విషయాలను నేర్చుకోవాలని మరియు వాటి మీద పట్టు సాధించాలని తద్వారా ఎన్నో అవకాశాలు వస్తాయని ప్రధానంగా ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో విద్యనభ్యసించడానికి అవకాశాలు వస్తాయని మరియు ఉజ్వలమైన భవిష్యత్తుకు పునాది వేసుకోవచ్చు అని వారు చెప్పారు. విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక దశ నుండే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించిన ద్వారా లక్ష్యాలను సులభంగా సాధించగలుగుతున్నారని వారు అభిప్రాయపడ్డారు. అల్ఫోర్స్ జూనియర్ కళాశాలకు చెందినటువంటి వారి కుమారుడైన వి. శ్రేయస్ రెడ్డి, జాతీయస్థాయి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలను నమోదు చేసి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో సీట్లను సాధించడం చాలా గొప్ప విషయమని తెలుపుతూ

ఐఐఐటి బెంగళూరు – కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్
ఐఐటి బాంబే – కెమికల్ ఇంజనీరింగ్

జాతీయ స్థాయిలో నిర్వహించిన అన్ని పరీక్షల ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన అతడు భవిష్యత్తులోనూ అదే విజయం పరంపరను బిట్స్ పిలానీలో సైతం కొనసాగించి అగ్రగామిగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ జగన్నాథ రథయాత్ర ఉత్సవ కమిటీ సభ్యులు నరహరి , డాక్టర్ కెప్టెన్ మధుసూదన్ రెడ్డి , కన్న కృష్ణ , డాక్టర్ ఎల్. రాజభాస్కర్ రెడ్డి , తుమ్మల రమేష్ రెడ్డి , కొమరవెల్లి వెంకటేశం . పిల్లలు ఉద్యోగ భవిష్యత్తుపై అహర్నిశలు కృషి చేస్తు చక్కటి ప్రోత్సాహం అందిస్తున్న తల్లిదండ్రులైన నరేందర్ రెడ్డి ని మరియు వనజా నరేందర్ రెడ్డి ని హృదయపూర్వకంగా అభినందించి సత్కరించారు. భవిష్యత్తులోనూ వారి పిల్లలు అద్భుతమైన విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# పారదర్శకంగా ప్రజా పంపిణీ వ్యవస్థ

జనసైన్యం సిటి



ప్రజలకు నిత్యవసర వస్తువుల పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శంగా పనిచేసేలా ప్రజాపంపిణీ వ్యవస్థలో సంస్కరణలు చేపట్టామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం మానకొండూర్ మండలం మానకొండూర్, అన్నారం, పచ్చునూరు గ్రామాల్లో చౌకధరల దుకాణాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన నిత్యావసర సరుకులను ప్రభుత్వ నిర్ణయించిన ధరలకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతి అర్హులైన లబ్ధిదారునికి రేషన్ సరుకులు అందించడమే కాకుండా సరకుల పంపిణీలో ఎలాంటి అవకతవకలు లేకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకున్నదన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన చౌక ధరల దుకాణాల ద్వారా గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని చెప్పారు.రేషన్ దుకాణాల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని సంబంధిత డీలర్లకు సూచించారు. ప్రజలకు నిర్ణీత సమయంలో నాణ్యమైన బియ్యం, ఇతర నిత్యావసర వస్తువులు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, మార్కెట్ కమిటీ చైర్మన్ మఱ్ఱి ఓదెలు, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి నరేష్, బందెల మహేందర్, బి.మల్లయ్యగౌడ్, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, బొట్ల స్వరూప-కిషన్, రామిడి తిరుమల్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, రొంటాల శ్రీనివాస్ రెడ్డి, కనకం అశోక్, ఇర్ఫాన్, కోంఢ్ర సురేష్, కొత్తకొండ శంకర్, కోంఢ్ర సంపత్, బుర్ర శ్రీధర్ గౌడ్, ఎడ్ల శ్రీధర్, తమిశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం




**జనసైన్యం సిటి**
నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని.. ఆయన పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శనీయమని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఉన్నతాధికారులు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. వీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్,వివిధ శాఖల అధికారులు తదితరులు, కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు కడారి ఐలయ్య, కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీర్ల బీరయ్య, కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రే రాజు, జిల్లా సహాయ కార్యదర్శి జూలపల్లి రఘునందన్, కురుమ సంఘం ట్రస్ట్ అధ్యక్షుడు చిగుర్ల శ్రీనివాస్, పంచాయతీ కమిటీ జిల్లా అధ్యక్షుడు కోరే గట్టయ్య, కురుమ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు శవాల అక్షయ్, కురుమ సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు గుంటి స్వరూప, జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ మీస రమాదేవి, కురుమ సంఘం రామడుగు మండల అధ్యక్షుడు కడారి వీరయ్య, మీస మాధురి, చిట్కూరు శ్రీనివాస్, యోగేందర్, గడ్డల కోమలత, కర్రె రవి తదితరులు పాల్గొన్నారు.



సాయి సమిక్ష్ కు జన్మదిన శుభాకాంక్షలు

## ఈనెల 5న భగత్‌నగర్‌లో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవం



**జనసైన్యం సిటి**

కరీంనగర్ పట్టణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గత 50 సంవత్సరాలుగా ఆనవాయితీగా నిర్వహిస్తున్న 'శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవం' ఈ సంవత్సరం కూడా అత్యంత వైభవంగా జరగనుందని పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కోలకాని నర్సయ్య, ప్రధాన కార్యదర్శి పండుగ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 5వ తేది ఆదివారం నిర్వహించనున్న ఈ వేడుకలకు హాజరుకావాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు గారిని సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి జాతరకు ఆహ్వానించడం జరిగింది. ఈ పవిత్ర బోనాల మహోత్సవంలో కట్టరాంపూర్, బోయవాడ, భగత్ నగర్ మరియు జ్యోతినగర్ ప్రాంతాల నుండి ముదిరాజ్ మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు తీసుకువచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పిస్తారు. మేళతాళాలు, డప్పు చప్పుళ్లు, పసుపు-కుంకుమలు, గాజులతో ఈ ఉత్సవం అత్యంత కన్నులపండువగా నిర్వహించబడుతుందని తెలిపారు.

## మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యకు ఘన నివాళి..

### జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



**జనసైన్యం సిటి**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బహుముఖ ప్రజ్ఞాశాలి, ఆర్థిక వ్యవహారాల్లో అపార అనుభవం కలిగిన స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆ మహనీయుడికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన ప్రజాసేవలు, రాజకీయ జీవితం, పరిపాలనా దక్షతను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య నిరాడంబర జీవనశైలితో, నిజాయితీతో ప్రజలకు సేవలు అందించి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఆర్థిక మంత్రిగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సమర్థంగా నిర్వహించిన ఆయన, ముఖ్యమంత్రిగా ప్రజా సంక్షేమం, పరిపాలనలో పారదర్శకతకు పెద్దపీట వేశారని గుర్తు చేశారు. రాజకీయాల్లో విలువలు, క్రమశిక్షణ, నిబద్ధతకు ఆయన నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొని రోశయ్యకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో స్వామి ఆర్డీవోలు షర్మిల, జల కుమారి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీరామ్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు కన్న కృష్ణ, మునీందర్ ఆర్యవైశ్య సంఘాల నాయకులు పలువురు అధికారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం




ఉద్యోగుల సంక్షేమం, ఆరోగ్య భద్రత, ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం అత్యంత చిత్తశుద్ధితో పనిచేస్తోందని, ఉద్యోగులు ఎలాంటి అపోహలకు గురికావద్దని టీఎన్జీవోల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ అన్నారు.

కరీంనగర్ జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక అంశాలపై సమగ్రంగా వివరించారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రతను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్న ఆయన, త్వరలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధ్యక్షతన జరిగే ఉన్నతస్థాయి సమావేశంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, జేఏసీ నాయకులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొని ఎంప్లాయీ హెల్త్ స్కీం అమలుకు సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు.

దేశవ్యాప్తంగా ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న ప్రముఖ ఆసుపత్రుల యాజమాన్యాలతో ఇప్పటికే పలుమార్లు చర్చలు జరిపినట్లు వెల్లడించిన ఆయన, ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఉద్యోగుల ఆరోగ్య పథకాలను సైతం క్షుణ్ణంగా అధ్యయనం చేసి, వాటిలోని ఉత్తమ విధానాలను తెలంగాణలో అమలు చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు లభిస్తున్న వైద్య సదుపాయాలకు ఏమాత్రం తీసిపోని విధంగా తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులకు అత్యాధునిక, పారదర్శక, నాణ్యమైన వైద్య సేవలు అందించే విధంగా కొత్త ఎంప్లాయీ హెల్త్ స్కీంను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఎంప్లాయీ హెల్త్ ట్రస్ట్ నిర్వహణ పూర్తిగా పారదర్శకంగా ఉండేలా సమర్థులైన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉద్యోగులు ప్రభుత్వంపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ట్రస్ట్ సమర్థవంతంగా పనిచేసేలా అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పీఆర్సీ, డీఏల అంశాలపై ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందని, ఉద్యోగులకు ఎలాంటి నష్టం జరగకుండా నిర్ణయాలు తీసుకునే దిశగా చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. పెండింగ్ డీఏ బకాయిలు, ఏరియర్ల చెల్లింపుల విషయంలో కూడా ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వం నిరంతరం చర్చలు జరుపుతోందని, ఉద్యోగుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తగిన నిర్ణయాలు తీసుకుంటామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసిందని, ఆ కమిటీ నివేదిక ఆధారంగా త్వరలో విధివిధానాలు ప్రకటించనున్నట్లు తెలిపారు. ఉద్యోగుల ప్రయోజనాలకు భంగం కలగకుండా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక సూచనల మేరకు ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం ఇప్పటికే దాదాపు పూర్తిస్థాయిలో క్లియర్ చేసిందని, మిగిలిన బకాయిలను కూడా దశలవారీగా విడుదల చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారంపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, వారి బకాయిలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో అందించే విషయంలో ప్రభుత్వం దృఢసంకల్పంతో ఉందని స్పష్టం చేశారు. తెలంగాణలో అమలవుతున్న ఉద్యోగుల సంక్షేమ విధానాలు దేశానికే ఆదర్శంగా నిలిచేలా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని మారం జగదీశ్వర్ పేర్కొన్నారు. ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న ఉద్యోగుల సంక్షేమ, ఆరోగ్య భద్రతా విధానాలను అధ్యయనం చేసి, వాటిలోని అత్యుత్తమ అంశాలను తెలంగాణలో అమలు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఉద్యోగులు ఎలాంటి ఆందోళనలకు గురికాకుండా ప్రభుత్వంపై విశ్వాసం ఉంచాలని, త్వరలోనే ఉద్యోగుల అనుమానాలకు తెరదించే విధంగా పలు కీలక నిర్ణయాలు వెలువడనున్నాయని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా టీఎన్జీవోల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. "సభ్యత్వం అంటే కేవలం డబ్బుల సేకరణ కాదు... అది గులకరాళ్ల సేకరణ కాదు... ఉద్యమకారుల సేకరణ. సభ్యత్వమే సంఘ బలానికి, ఐక్యతకు, చట్టబద్ధమైన ప్రతినిధ్యానికి ప్రతీక. సభ్యత్వం ఉన్న ప్రతి ఉద్యోగికి సంఘం అండగా ఉంటుంది. మన సంఖ్యే మన బలం, మన ఐక్యతే మన విజయానికి పునాది" అని మారం జగదీశ్వర్ స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, కేంద్ర సంఘం నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి, రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మీందర్ సింగ్, పట్టణ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, పట్టణ కార్యదర్శి వెలిచాల సుమంతరావు, లవ కుమార్‌తో పాటు వివిధ శాఖల ఉద్యోగ సంఘాల నాయకులు, జేఏసీ ప్రతినిధులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చివరలో సభ్యత్వంపై ఈ సందేశం చేరడంతో పత్రికా ప్రకటనకు ఉద్యమ స్ఫూర్తి, సంఘ బలం, సభ్యత్వం ప్రాముఖ్యత మరింత స్పష్టంగా ప్రతిబింబిస్తుంది.

ఈ విలేకరుల సమావేశంలో జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ కేంద్ర సంఘం నాయకులు , రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మీందర్ సింగ్, పట్టణ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, కార్యదర్శి వెలిచాల సుమంతరావు, పెన్షనర్ల సంఘం అధ్యక్షులు పెండ్యాల కేశవరెడ్డి తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి కార్యదర్శి శంకర్ జిల్లా నాయకులు లవ కుమార్ అస్గర్ అలీ కరుణాకర్ నారాయణ మర్రి శ్రీనివాస్ బాలాజీ తో పాటు వివిధ శాఖల ఉద్యోగ సంఘాల నాయకులు, జేఏసీ ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రైతుల సేవే విండోల లక్ష్యం కావాలి



**జనసైన్యం సిటి**

రైతుల సేవే విండోల లక్ష్యం కావాలి : ఎమ్మెల్యే కవ్వంపల్లి

రైతులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు పని చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం మానకొండూర్ సింగిల్ విండో నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విండో చైర్మన్ గా నాగిశెట్టి రాజయ్య, డైరెక్టర్లుగా ఏనుగుల చొక్కారెడ్డి,కత్తెర్ల రాజు,మంగురపు నర్సవ్వ,సుధగోని తిరుపతిగౌడ్, గాలి మొగిలి,కొట్టె అంజిరెడ్డి, ఎం.రామకృష్ణ,దూలం దేవేంద్ర, కొలిపాక మొగిలి, బుర్ర శ్రీకాంత్, కుర్ర వెంకటస్వామి, ఏగోళపు శ్రీనివాస్ గౌడ్ ల చేత జిల్లా సహకార శాఖ సీనియర్ రిజిస్ట్రార్ శైలజ ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతన్నలకు అండగా నిలవాలని, సింగిల్ విండో వ్యవస్థ ద్వారా రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు, పంట రుణాలు, పంటల బీమా వంటి సేవలను పారదర్శకంగా అందించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికే పెద్దపీట వేస్తున్నదని, రైతు భరోసా కింద ఎకరానికి ఏటా రూ.12,000 పెట్టుబడి సాయం, రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీ అమలు చేస్తున్నదని, అర్హులైన ప్రతి రైతుకూ అందేలా సింగిల్ విండోలు కీలక పాత్ర పోషించాలన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, అవినీతికి తావు లేకుండా రాజకీయాలకు అతీతంగా పని చేయాలని ఎమ్మెల్యే హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి,పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, బుర్ర శ్రీధర్,ఇర్ఫాన్, కోంండ్ర సురేష్, కొత్తకొండ శంకర్, సాయిరి దేవయ్య, గొల్లెన కొమురయ్య, తమిశెట్టి రాజేశ్, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ శ్యామ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ



జనసైన్యం సిటి

తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో పగిడిపల్లి శ్యామ్ (తెలంగాణ శ్యామ్)పై ఎల్ఎండీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. ఈ మేరకు శనివారం రోజున గునుకుల కొండపూర్ సర్పంచ్, బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ , నాయకులు బొంతల కళ్యాణ్ చంద్ర, గాజె రమేష్, చింతం శ్రీనివాస్ , సుగుర్తి జగదీశ్వర చారి, ,గడ్డం అరుణ్ , బూట్ల శ్రీనివాస్ లతో కలిసి లిఖితపూర్వకంగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు వివరాల్లోకి వెళితే... గత జూన్ 20న కొత్తపల్లి గ్రామంలో ఎల్లమ్మ బోనాల సందర్భంగా రెండు వర్గాల మధ్య చిన్నపాటి వివాదం జరిగింది. ఈ వివాదానికి ఎటువంటి సంబంధం లేని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణపై పగిడిపల్లి శ్యామ్ అలియాస్ తెలంగాణ శ్యామ్ బాధ్యతారహితంగా, రెచ్చగొట్టేలా మాట్లాడారని అజయ్ వర్మ ఫిర్యాదులో పేర్కొన్నారు. జూలై 2వ తేదీన ఒక యూట్యూబ్ న్యూస్ ఛానల్ (జి.8 )లో తెలంగాణ శ్యామ్ మాట్లాడుతూ కేంద్రమంత్రి , ఎమ్మెల్యే "గ్రామానికి వస్తే చెప్పులతో కొట్టండి" అంటూ ప్రజలను రెచ్చగొట్టేలా , ప్రేరేపించేలా వ్యాఖ్యానించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ రకమైన వ్యాఖ్యలు గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించడమే కాకుండా, ప్రజాస్వామ్య విలువలను, ప్రజా ప్రతినిధులను అవమానించేలా ఉన్నాయని ఫిర్యాదుదారుడు సొల్లు అజయ్ వర్మ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఆధారాలను సిడి పోలీసులకు సమర్పించారు. ఈ విషయాన్ని పరిశీలించి, తక్షణం తెలంగాణ శ్యామ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ అజయ్ వర్మ కోరారు.

## మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా ఘన నివాళి



జనసైన్యం సిటి

మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్ మరియు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డిప్యూటీ మీ ఏరియా యాదగిరి సునీల్ రావు పాల్గొని రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాలుగు సార్లు శాసనమండలి సభ్యునిగా సేవలందించి. రెండుసార్లు శాసనసభ సభ్యునిగా కూడా ప్రజల తరఫున పనిచేసిన వ్యక్తి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా వ్యవహరించి, అత్యధికంగా 16 సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన అరుదైన ఘనత రోశయ్య గారిది అని అన్నారు. అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి మరణానంతరం, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 14 నెలల పాటు రాష్ట్రాన్ని పాలించి. ఒకసారి పార్లమెంట్ సభ్యునిగా కూడా ఎన్నికై తమ సేవలను అందించి.. శాసనమండలి, శాసనసభ మరియు పార్లమెంట్ ఇలా మూడు చట్టసభల్లో పనిచేసిన గొప్ప నాయకుడిగా రోశయ్య గారికి పేరుందని తెలిపారు. 2011 నుండి 2016 వరకు తమిళనాడు రాష్ట్ర గవర్నర్‌గా పూర్తికాలం పాటు తమ బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించారు. ఆర్య వైశ్య కులంలో జన్మించిన ఆయన ఒక గొప్ప జాతీయ నాయకుడిగా ఎదిగారు. దేనికీ బెదరకుండా, ప్రతి విషయంపై పూర్తి స్థాయి అవగాహనతో వ్యవహరించే గొప్ప రాజకీయ పరిణతి ఉన్న నాయకుడు ఆయన. ఏ ముఖ్యమంత్రి మంత్రివర్గంలో పనిచేసినా, వారికి అత్యంత విశ్వసనీయమైన వ్యక్తిగా మెలిగి వారి పూర్తి నమ్మకాన్ని చూరగొన్న వ్యక్తి కొణిజేటి రోశయ్య .వారి జయంతి సందర్భంగా వారి విశేషమైన సేవలను, మచ్చలేని రాజకీయ జీవితాన్ని స్మరించుకుంటూ వారికి చిత్రపటానికి పూలమాలవేసి మనస్ఫూర్తిగా నివాళులు అర్పించడం జరిగిందని అన్నారు.
ఈ కార్యక్రమంలో నగరపాలక మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, పలువురు కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు.

## అగ్ని ప్రమాదం తీరును పరిశీలించిన రాజన్న సిరిసిల్ల జిల్లా డిఎస్పి నాగేంద్ర చారి



జనసైన్యం సిటి

. నిన్నటి రోజు తెల్లవారు జామున ఇల్లంతాకుంట మండలములోని తాళ్ళపల్లి గ్రామంలోని రాజా రాజేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ పత్తి మిల్లు లో జరిగిన అగ్ని ప్రమాదం చోటు చేసుకోగా . ఈ రోజు ఉదయం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎంజూ నాగేంద్ర చారి పరిశీలించడం జరిగింది. డీఎస్పీ మాట్లాడుతూ నిన్నటి రోజు జరిగిన పత్తి మిల్లులో జరిగిన అగ్ని ప్రమాదం సహజంగానే( ప్రకృతి )ఆధారంగానే పత్తి గింజలు తేమ శాతం ఎక్కువై రాపిడి వల్ల అగ్ని రాచుకోవడం వల్ల అగ్ని ప్రమాదం చోటు చేసుకుని మిల్లులో ఉన్న 300టన్నుల పత్తి గింజలు మంటల్లో కాలిపోవడం జరిగింది అని అప్పటి కే అగ్ని మాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించిన కూడా ఫలితం లేకుండా పోయింది అని ఇంకా మిల్లు లో జరిగిన సంఘటన పై కూడా స్థానికులు ఎవ్వరూ కూడా ఏమి మాట్లాడడం లేదు కాబట్టి సహజంగానే అగ్ని ప్రమాదం జరిగిందని ఇంకా ప్రాథమిక తనికిలో తెలియడం జరుగుతుంది అని రాజన్న సిరిసిల్ల జిల్లా డీఎస్పీ నాగేంద్ర చారి మాట్లాడుతూ అన్నారు... ఈకార్యక్రమంలో ఇల్లంతకుంట ఎఱ సిరిసిల్ల అశోక్ కుమార్...మిల్లు యజమాని శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం కొణిజేటి రోశయ్య 93వ జయంతి వేడుకలు




జనసైన్యం సిటి

కరీంనగర్ డిసిసి కార్యాలయంలో కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కంకణాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య గారి 93వ జయంతి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.
ఈ కార్యక్రమానికి కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మున్సిపల్ కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ గారు హాజరై ఆర్.జి.పి.ఎస్ జిల్లా చైర్మన్ మడుపు మోహన్ తదితరులతో కలిసి రోశయ్య చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.
అనంతరం కార్యక్రమాన్ని నిర్దేశించి వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ..రోశయ్య గారి నాయకత్వంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం లేకుండా నాటి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా అవలీలగా బడ్జెట్ ను ప్రవేశపెట్టి రికార్డు స్థాయిలో ఫైనాన్స్ మినిస్టర్ గా పని చేసిన అనుభవం ఉన్న వ్యక్తిగా కొనిజేటి రోశయ్య రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలలో ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్నారు. వారు చేపట్టిన ఆర్థిక సంస్కరణల ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థికంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందింది, వైయస్సార్ ఇలాంటి అనేకమంది ముఖ్యమంత్రుల నాయకత్వంలో పనిచేసినటువంటి సుదీర్ఘ రాజకీయ అనుభవం నేతగా చివరి వరకు కాంగ్రెస్ పార్టీ పట్ల చిత్తశుద్ధితో పనిచేసిన రోశయ్య సేవలను సమరించుకుంటూ వారికి నివాళులర్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ నగర అధ్యక్షులు అహమ్మద్ అలీ, కామ్ రెడ్డి రామ్ రెడ్డి ,ఫహద్,పంజాల స్వామి గౌడ్, ఇమ్రాన్ ఘని,వసీం,అందే శంకర్, రంగు రాజు, రంగు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కరింనగర పురవీధుల్లో జగన్నాథ రథయాత్రను విజయవంతం చేద్దాం



జనసైన్యం సిటి

జూలై 16, 2026 గురువారం రోజు మధ్యాహ్నం మహాలక్ష్మీ దేవాలయ ప్రాంగణం నుంచి ప్రారంభమయ్యే శ్రీ జగన్నాథ రథయాత్ర కార్యక్రమంలో అశేష భక్తకోటి పాల్గొని రథాన్ని లాగుతూ మోక్షమా పొందాలని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు. ఈ రోజు ఇస్కాన్ నరహరి ప్రభు జీ నాయకత్వంలో శ్రీ జగన్నాథ రథయాత్ర ఉత్సవ కమిటీ నిర్వహించిన గోడ పత్రిక ఆవిష్కరణ మహోత్సవంలో పాల్గొని వాల్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడుతూ జగన్నాథ, బలభద్ర, సుభద్ర తోబుట్టువులు రథంపై కొలువైన పుణ్య యాత్రలో మహాశక్తి దేవాలయం నుంచి మంకమ్మ తోట, తెలంగాణ చౌక్, బస్టాండ్, టవర్ సర్కిల్ గుండా వైశ్య భవన్ వరకు జరుగుతుందని తెలియజేశారు. ఈ రథయాత్రకు కావలసిన ఏర్పాట్లను చేయాల్సిందిగా భక్తులను కోరారు. జగన్నాథుడి రథాన్ని లాగే అవకాశం కరినగరం హిందూ బంధువుకు దక్కడం మహా భాగ్యమని అన్నారు. కరినగరంలో ఐదోసారి ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జగన్నాథ రథయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తిని చాటుకోవాలని, రథం లాగామని అదృష్టాన్ని చేజిక్కించుకోవాలని నరహరి ప్రభు జీ అన్నారు. జగన్నాథ రథయాత్ర ఉత్సవ కమిటీ పక్షాన కన్న కృష్ణ జరుగుతున్న ఏర్పాట్లను బండి సంజయ్‌కి వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బండి రమణారెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్షులు కన్న కృష్ణతో పాటు కమిటీ సభ్యులు డాక్టర్ ఎల్ రాజభాస్కర్ రెడ్డి, తుమ్మల రమేష్ రెడ్డి, బుర్ర మధుసూదన్ రెడ్డి, కొమురవెల్లి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల సొంతింటి కలలను నిజం చేస్తాం



జనసైన్యం సిటి

చొప్పదండి నియోజకవర్గం లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం నారాయణపూర్ లో ఇందిరమ్మ లబ్ధిదారురాలు చింతల తాడేపు లక్ష్మీనర్సమ్మ గృహప్రవేశం కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరైనారు. ఈ సందర్భంగా ఒంటరి మహిళనైన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకున్న ఎమ్మెల్యే సత్యం కు నర్సమ్మ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో చొప్పదండి నియోజకవర్గం లో ఇప్పటివరకు అర్హులైన లబ్ధిదారులకు 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు,మరియు మరో 2000 ఇండ్లు మంజూరు కు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మందికి ఇందిరమ్మ ఇండ్లను అందజేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లో నిరుపేదల సొంటింటి కలను నిజం చేస్తామని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో నిరుపేదల కోసం ఒక్కటంటే ఒక్కటి కూడా కట్టించలేదని గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో నాటి కెసిఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇండ్లు రాని నిరుపేదలు ఆందోళన చెందవద్దని, రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంత్రి మహేందర్,సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమల్ రావు,సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు ముద్దం నగేష్,సర్పంచ్ లు ధీకొండ బాబాలక్ష్మి మధు,చిందం ఆంజనేయులు,బీర్ల ఆనంద్,బాసవేని శ్రీనివాస్,రేండ్ల శ్రీనివాస్,వేముల భాస్కర్,పడాల రాజన్న,మాజీ జెడ్పిటిసి గునుకొండ బాబు,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బైరిశెట్టి సంపత్,కాంగ్రెస్ నాయకులు గుజ్జుల బాపురెడ్డి,కంకణాల రాజగోపాల్ రెడ్డి, సాగి అజయ్ రావు, అట్ల శేఖర్ రెడ్డి,రేండ్ల రాజిరెడ్డి, గంగినేని నవీన్,గడ్డం జానీ దాతు అంజి,గడ్డం అంజయ్య, కార్యకర్తలు ,ప్రజలు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య ఆశయ సాధనకి నేటి యువత ఉద్యమించాలి.




భూమికోసం,భూక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనపై తిరుగుబాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరవీరుడు కమ్యూనిస్టు దొడ్డి కొమురయ్య ఆశయ సాధన కోసం నేటి యువత ఉద్యమాలకు సిద్ధం కావాలని పంజాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.శనివారం రోజున దొడ్డి కొమురయ్య 80 వ వర్ధంతి సందర్భంగా బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చిత్రపటానికి పంజాల శ్రీనివాస్ పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.

ఈ సందర్భంగా పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు దొరల ఆగడాలను ఎదిరించలేని స్థితిలో దొడ్డి కొమురయ్య ఒక వైపు దొరల గుండాల తూటాల ఎదురు నిలుచుని పేగులు బయటికి వస్తున్న ఆంధ్ర మహాసభకు జై అంటూ నేలకొరిగిన ఆయన తెగువ నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నప్పటికీ కరీంనగర్ జిల్లాలో నేటికీ దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటు చేయకపోవడం ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనం అన్నారు. కడివెండి చుట్టూ పక్కల 40 గ్రామాలలో పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉవ్వెత్తున చెలరేగిన సమయంలో ప్రజలను ఐక్యపరచి పోరాటాలకు సిద్ధం చేసి సబండ వర్గాల స్వేచ్ఛ కోసం ప్రాణ త్యాగానికి కూడా వెనకాడని ధైర్యశాలి కొమురయ్య అని కొనియాడారు.అమరుల త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం నేటికీ సమస్యలతో సతమతమవుతుందని నీళ్లు, నిధులు, నిరుద్యోగం నేటికీ అలాగే ఉన్నాయని ప్రభుత్వాలు మారిన ప్రజల జీవన స్థితిగతులు మారడం లేదని అమరులకు ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా లేదని ప్రజా వ్యతిరేక పరిపాలనపై ఉద్యమాలకు సిద్ధం కావాలని పంజాల శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, కార్యవర్గ కౌన్సిల్ సభ్యులు టేకుమల్ల సమ్మయ్య,పైడిపల్లి రాజు, కసిరెడ్డి మణికంఠ రెడ్డి, కటిక రెడ్డి, బుచ్చన్న యాదవ్, బీర్ల పద్మ, మచ్చ రమేష్, బూడిద సదాశివ నగర నాయకులు కసి బోసుల సంతోష్ చారి సునావత్ శ్రీనివాస్ నాయక్, భాకం అంజయ్య, అల్లెపు రాజు, కాల్వ శ్రీనివాస్ యాదవ్, రాము,సందీప్ రెడ్డి, బోయిని రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 80 వ వర్ధంతి.



**జనసైన్యం సిటి**

తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా జగిత్యాల పట్టణంలోని దొడ్డి కొమురయ్య గారి విగ్రహానికి బీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముసిపట్ల లక్ష్మి నారాయణ, తెలంగాణ వంజరి సంఘం మాజీ జాయింట్ సెక్రటరీ ఆరె శంకర్ కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. దొడ్డి కొమురయ్య భూమికోసం భుక్తి కోసం బానిస సంఖ్యల్ల విముక్తి కోసం జరిగిన అలుపెరుగని పోరాటంలో తొలి తెలంగాణ అమరుడుగా ఖ్యాతికెక్కిన దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి వారి ప్రాణ త్యాగం వలన ఈనాడు మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నాం! వారి యొక్క ధైర్య సాహసాలు పోరాట పట్టిన గుర్తించిన మన శీ ఇలాంటి సందర్భాలలో వారి యొక్క పోరాట పటిమ వారి ధైర్య సాహసాలు ప్రాణలకు తెగించి ముందు కెళ్లిన దొడ్డి కొంరయ్య పోరాట ప్రతిమ గురించి ఈ సందర్భంగా నేటితరం యువతకు బోధించుకోవాల్సిన అవసరం ఉన్నది. నేటి యువత ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని సమాజంలో జరుగుతున్నటువంటి అన్యాయాలకు అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడవలసిన అవసరం ఉన్నది. వారి త్యాగం వల్లనే లక్షలాది ఎకరాల భూమి పంపిణీ చేయడం జరిగింది. కడివెండి చుట్టు ప్రక్కల 40 గ్రామాలలో పెద్ద ఎత్తున ఉద్యమాలు వువ్వెత్తున చెలరేయి ప్రజలు ఐక్య పోరాటాలకు సిద్ధమైనారు. దొడ్డి కొమురయ్య ఏ ఒక్క కులము కోసమో, ఏ ఒక్క మతం కోసమో కాకుండ సబ్బండ వర్గాల స్వేచ్ఛ కోసం ప్రాణా త్యాగానికి కూడా వెనుకాడని ధైర్యశాలి. కావున జులై 4 శనివారము రోజున తెలంగాణ వ్యాప్తముగా 80వ వర్ధంతి వేడుకలలో రాష్ట్రంలోని ప్రజానీకం కుల మతాల కతీతముగా అధిక సంఖ్యలో హాజరై వివిధ కుల సంఘాల ప్రతినిధులు ముసిపట్ల లష్మినారాయణ, ఆరె శంకర్, దూడ తిరుపతి, బందెల మల్లయ్య, వెన్నెల మహేష్, పాపునక శ్రీనివాస్, పిండేరి శ్రవణ్, తదితరులు ఘననివాళులు అర్పించిన్నారు.

## మెట్ పల్లి డివిజన్ పవర్ జేఏసీ ఏర్పాటు



**జనసైన్యం సిటి**

జగిత్యాల జిల్లా మెట్ పల్లి డివిజన్ పవర్ జేఏసీ ఎర్పాటు శనివారం జరిగింది.డివిజన్ చైర్మన్ గా మునుగురి లక్ష్మణ్, జనరల్ సెక్రెటరీగా జరుపుల హరిప్రసాద్ లు ఎన్నికయ్యారు.ఈసందర్భంగా సమస్యల మీద పవర్ జేఏసీ జిల్లా చైర్మెన్ అజీజ్ , సెక్రటరీ జనరల్ రాంజీ నాయక్ ఆధ్వర్యంలో మెట్ పల్లి డివిజన్ పవర్ జేఏసీ ఏర్పడ్డి డివిజన్ స్థాయి సమావేశంలో విద్యుత్ శాఖలో పని చేస్తున్న కార్మికుల హక్కుల కోసం జేఏసీ కృషి చేస్తుందని వివిధ సంఘాల నుండి కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. వేణు, గోపాల్ రెడ్డి,సురేష్ , రవీందర్,అనంతం,శ్రీనివాస్ ,శంకర్, నరహరి లను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఎన్నికైన కమిటీకి పలువురు అభినందనలు తెలిపారు.

## ఐవివై విద్యా సంస్థలో వినూత్నంగా ఓటింగ్ ప్రక్రియ నిర్వహణ



**జనసైన్యం సిటి**

ప్రజాస్వామ్యం విలువలకు నాంది పలికిన స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు ....

సీతారాంపూర్ లోని IVY ( CBSC ) విద్యా సంస్థలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. President , vice president , academic , cultural , sports , discipline delegates , house captains ల ఎంపిక కోసం నిర్వహించిన ఈ ఎన్నికల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి, బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా ఓటు వేయడం విశేషంగా ఆకట్టుకుంది. ఎన్నికల నిర్వహణలో ప్రజాస్వామ్య వ్యవస్థలో అనుసరించే విధానాలను విద్యార్థులకు ప్రత్యక్షంగా పరిచయం చేశారు.

ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు పసుల మహేష్ కో చైర్మన్ శ్రీ దాసరి శ్రీ పాల్ రెడ్డి మాట్లాడుతూ, “నేటి విద్యార్థులే రేపటి నాయకులు. పాఠశాల స్థాయిలోనే ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ నైపుణ్యాలు, సేవాభావం, బాధ్యతను అలవర్చుకునే అవకాశాన్ని ఇలాంటి ఎన్నికలు కల్పిస్తాయి. ఓటు విలువను తెలుసుకుని సమాజానికి ఆదర్శ



పౌరులుగా ఎదగాలని” విద్యార్థులకు సూచించారు. అనంతరం స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలలో విజయం సాధించిన ప్రెసిడెంట్ R హాసి గ్రేడ్ 8 , వైస్ ప్రెసిడెంట్ B నేహాల్ గ్రేడ్ -9, మరియు వివిధ రకాల టీం కెప్టెన్లుగా తన్విత గ్రేడ్ -9, కనిష్క రెడ్డి , గ్రేడ్ -9, భవ్య శ్రీ గ్రేడ్ -9, సహర్ష్ రెడ్డి , హరినాక్షి , రితన్య రెడ్డి , జియాన్స్ మిశ్రా , ప్రజ్వేష్ రెడ్డి , ఐషాని , శ్రీజ య్ , హాసైక విజేతలుగా నిలిచారు . తదుపరి పాఠశాల యాజమాన్యం వారిని ప్రశంసించారు .

## గ్రామాలకు ఇచ్చే నిధులన్నీ కేంద్రానివే



**జనసైన్యం సిటి**

గ్రామ పంచాయతీలకు ఇచ్చే నిధులన్నీ నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వమే ఇస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. గ్రామాల అభివృద్ధికి వెచ్చించాల్సిన ఆ నిధులను పంచాయతీ సిబ్బంది జీతభత్యాలకు ఖర్చు చేయడంతోపాటు అభివృద్ధి కుంటుపడుతోందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నయాపైసా కూడా ఇయ్యడం లేదన్నారు. ఈరోజు సాయంత్రం కథలాపూర్ మండలంలో పర్యటించిన బండి సంజయ్ గంభీర్ పూర్, పోసానిపేట, ధూంపేట్ గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయిన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గంభీర్ పూర్ గ్రామస్థులు భారీ ఎత్తున తరలివచ్చి బండి సంజయ్ కు స్వాగతం పలికారు. గ్రామంలో వాటర్ సమస్య ఉందని పేర్కొంటూ పలు సమస్యలను ప్రస్తావించారు.ఆయా సమస్యల పరిష్కారానికి తన వంతు క్రుషి చేస్తానని మాట ఇచ్చిన బండ సంజయ్ గ్రామస్తులను ఉద్దేశించి ప్రసంగించారు. గ్రామంలో జరిగే అభివృద్ధి పనులన్నీ కేంద్రం ఇస్తున్న నిధులతోనే కొనసాగుతున్నాయని చెప్పారు. ఉజ్వల గ్యాస్ కనెక్షన్, మొదలు టాయిలెట్ల నిర్మాణం వరకు కేంద్ర నిధులతోనే చేపట్టినవేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నయాపైసా ఇవ్వడం లేదన్నారు. తెలంగాణ ప్రజలు వాస్తవాలు గ్రహించాలని, కేంద్రం నిధులిస్తుంటే అభివృద్ధి చేయకుండా ఆ నిధులను ఎందుకు డైవర్ట్ చేస్తున్నారో చెప్పాలంటూ కాంగ్రెస్ నేతలను నిలదీయాలని కోరారు.



## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**జనసైన్యం సిటి**

ధర్మపురి మండలం కోసునూరుపల్లె గ్రామంలో ఎన్నం సుజాత-మల్లారెడ్డికి ప్రభుత్వం మంజూరు చేసిన నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనమట్ల దినేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ చినుముల లావణ్య, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలుముల లక్ష్మణ్, మండల ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళను కిడ్నాప్ చేసి దోపిడీ, హత్యాయత్నం చేసిన నిందితుడి అరెస్ట్




ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్‌లో భారీగా డబ్బులు నష్టపోయి, అప్పుల ఒత్తిడితో మహిళను కిడ్నాప్ చేసి, బంగారు ఆభరణాలు దోచుకుని హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడిని కరీంనగర్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు.

తేదీ. 01-07-2026 నాడు ఉదయం 1000 గంటలకు కరీంనగర్ టవర్ సర్కిల్ సమీపంలోని లేబర్ అడ్డా వద్ద కూలీ పనికి వేచి ఉన్న గంగాధర లక్ష్మి (55) అనే మహిళ అదృశ్యమైన ఘటనపై తొలుత కరీంనగర్-3 టౌన్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. అనంతరం దర్యాప్తులో మహిళను కిడ్నాప్ చేసి దోపిడీ చేసి హత్యాయత్నానికి పాల్పడినట్లు తేలడంతో కేసును కరీంనగర్-1 టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో గొల్లపల్లి గ్రామానికి చెందిన ధమ్మ దినేష్ రెడ్డి (21), డిగ్రీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఈ నేరానికి పాల్పడినట్లు గుర్తించారు. నిందితుడు ఞ×ఖఔ×చీ, జియో లాటరీ వంటి ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్, కలర్ ట్రేడింగ్ గేమ్స్‌కు బానిసై సుమారు రూ.4 లక్షలు నష్టపోయాడు. అదనంగా పలు లోన్ యాప్‌ల ద్వారా అప్పులు తీసుకుని వసూళ్ల ఒత్తిడిని ఎదుర్కొంటుండటంతో సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ నేరానికి పథకం రచించాడు. నేరానికి వారం రోజుల ముందే నగరంలోని పలు ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించిన నిందితుడు, 01-07-2026 న టవర్ సర్కిల్ లేబర్ అడ్డా వద్ద ఒంటరిగా ఉన్న బాధితురాలిని లక్ష్యంగా ఎంచుకున్నాడు. ర్యాపిడో బైక్‌ను బుక్ చేసి బాధితురాలిని తిమ్మాపూర్ వైపు తీసుకెళ్లి, అనంతరం నుస్తులాపూర్ గ్రామ శివారులో పొలాల వైపు తీసుకెళ్లాడు. అక్కడ బాధితురాలిపై దాడి చేసి ఆమె వద్ద ఉన్న బంగారు పుస్తెలు రెండు, ఐదు బంగారు గుండ్లు, ఒక బంగారు చెవిపోగు (అన్నీ కలిపి ఐదు గ్రాములు), 20 గ్రాముల వెండి మట్టెలను దోచుకున్నాడు. అనంతరం తన నేరాన్ని దాచిపెట్టే ఉద్దేశంతో బాధితురాలిని వ్యవసాయ బావిలోకి తోసివేశాడు. బాధితురాలు బావిలో ఉన్న తాడును పట్టుకుని ప్రాణాలు కాపాడుకునేందుకు ప్రయత్నించగా, ఆమె ఎట్టి పరిస్థితుల్లోనూ బ్రతకకూడదనే ఉద్దేశంతో, బ్రతికితే తనను గుర్తించే అవకాశం ఉందని భావించి, ఆమె పట్టుకున్న తాడును కూడా కత్తిరించి అక్కడి నుంచి పరారయ్యాడు. అయితే బాధితురాలికి ఈత రావడంతో బావిలో ఉన్న మోటార్ పైపులకు కట్టిన మరో తాడును పట్టుకుని రాత్రంతా బావిలోనే ప్రాణభయంతో గడిపింది. మరుసటి రోజు ఉదయం పొలం వద్దకు వచ్చిన రైతులు ఆమె కేకలు విని తాళ్లు, మంచం సహాయంతో బయటకు తీసి రక్షించారు. అనంతరం ఆమెను ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, కరీంనగర్‌కు తరలించి చికిత్స అందించారు. కేసును అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న పోలీసులు సాంకేతిక ఆధారాలు, సీసీ కెమెరా ఫుటేజ్, సెల్‌ఫోన్ విశ్లేషణ, ఫీల్డ్ ఇన్వెస్టిగేషన్ ఆధారంగా నిందితుడిని మార్కెట్ సమీపంలోని అమరవీరుల స్థూపం వద్ద అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు నేరాన్ని అంగీకరించాడు. నిందితుడి వద్ద నుంచి నిందితుడి మొబైల్ ఫోన్, బాధితురాలి మొబైల్ ఫోన్, నేరానికి ఉపయోగించిన మోటార్ సైకిల్‌ను, రూ.5,000 నగదు, బాధితురాలి 20 గ్రాముల వెండి మెట్టెలను పోలీస్ వారు స్వాధీనం చేసుకున్నారు. దోచుకున్న బంగారు ఆభరణాలను కరీంనగర్ టవర్ సర్కిల్‌లోని ఓ నగల వ్యాపారి అయిన వెనుమనోహర చారికి కి విక్రయించి రూ.30,000 పొందినట్లు విచారణలో వెల్లడైంది. ఆ బంగారు నగల వ్యాపారి అయిన వేణు మనోహర చారి వద్ద నుంచి బంగారు పుస్తెలు, ఐదు బంగారు గుండ్లు, 20 గ్రాముల వెండి మట్టెలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మిగిలిన ఆస్తి స్వాధీనం, శాస్త్రీయ ఆధారాల సేకరణ, ఇతర సాక్ష్యాల సమీకరణ పూర్తి చేసి త్వరలోనే చార్జిషీట్ దాఖలు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి

ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్, అక్రమ బెట్టింగ్ యాప్‌లు వ్యక్తులను ఆర్థికంగా, మానసికంగా దెబ్బతీసి చివరకు తీవ్రమైన నేరాలకు దారి తీసే ప్రమాదం ఉందని పోలీసులు హెచ్చరించారు. ఇటువంటి యాప్‌లకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.

అలాగే కూలీ పనుల కోసం లేబర్ అడ్డాల వద్ద వేచి ఉండే అమాయకులను లక్ష్యంగా చేసుకుని కొందరు నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇటీవల ఇదే తరహాలో కూలీ పనికి తీసుకెళ్తామని చెప్పి ఒక వ్యక్తిని గదిలో నిర్బంధించి దాడి చేసి నగదు దోచుకున్న కేసును కూడా కరీంనగర్ వన్‌టౌన్ పోలీసులు ఛేదించిన విషయాన్ని గుర్తు చేశారు. కూలీలు అపరిచిత వ్యక్తులను నమ్మి ఒంటరిగా వెళ్లవద్దని, పనికి తీసుకెళ్లే వ్యక్తుల వివరాలు, వాహనం నంబర్, గమ్యస్థానం వంటి సమాచారాన్ని తప్పనిసరిగా కుటుంబ సభ్యులకు లేదా తోటి కూలీలకు తెలియజేసి వెళ్లాలని సూచించారు. ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కేసును అత్యంత చాకచక్యంగా, సాంకేతిక ఆధారాలతో ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసిన ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్ కె. రామచందర్ రావు, ఇన్స్పెక్టర్ తిరుమల్, ఎస్సైలు సుమన్, చేరాలు, భాస్కర్, హెడ్ కానిస్టేబుల్ జ్ఞానేశ్వర్, పోలీస్ కానిస్టేబుళ్లు లక్ష్మీపతి, రాజ్‌కుమార్, ప్రశాంత్లను పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.



## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి సర్కారు లక్ష్యం..



**జనసైన్యం సిటి**

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం జైన గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రి లక్ష్మణ్ కుమార్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి అడ్లూరి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపిన మార్గం దేశానికి ఆదర్శమని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ద్వారా సాధికారత కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. విద్య, ఉపాధి రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా పేదల కొరకు పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడానికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. అర్హులకు రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు సన్న ధాన్యం పండించిన రైతులకు బోనస్ చెల్లిస్తున్నమని తెలిపారు. యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని సమాజంలోని అసమానతలను దూరం చేయడానికి కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదివాసీల సమస్యలు పరిష్కరించడం లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం




కుమురం భీమ్ అసిఫాబాద్ :- ఆదివాసీల సమస్యలు పరిష్కరించడం లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని బహుజన్ సమాజ్ పార్టీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. ఈ రోజు జిల్లా కేంద్రంలో బీఎస్పీ పార్టీ కార్యాలయాన్ని ప్రారంబించారు అనంతరం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మహనీయుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతకరం హాజరైన కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ ఆదివాసీల భూ హక్కులు చాలామంది గోండు, కొలాం, నాయక్‌పోడ్, ప్రధాన్ వంటి ఆదివాసీ కుటుంబాలకు సాగు చేస్తున్న భూములపై పూర్తి హక్కులు లేవు. ఫారెస్ట్ రైట్స్ ఆక్ట్ కింద ఆదివాసీలు హక్కుల కోసం దరఖాస్తులు పెట్టుకుంటే స్థానిక ఎమ్మెల్యే కనీసం ఆదివాసీల పట్ల చిత్తశుద్ధితో లేకుండా ఆదివాసీలను నిర్లక్ష్యం చేస్తున్నారు అని మండిపడ్డారు.

ఆదివాసీ ప్రజలకు విద్య అందించే విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు మారుమూల తండాలు, గూడేలలో పాఠశాలలు ఉన్నా ఉపాధ్యాయుల కొరత, రవాణా సమస్యలు, మధ్యలో చదువు మానివేయడం వంటి సమస్యలు ఉన్నాయి అని రామచంద్రం అన్నారు. ముఖ్యంగా ఉన్నత విద్యకు విద్యార్థులను ప్రోత్సహించే బాధ్యత నుండి స్థానిక ఎమ్మెల్యే , కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యాయని అన్నారు. ఆదివాసీల ఆరోగ్యం విషయం లో కూడ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలకు వైద్య సేవలు సమయానికి అందకపోవడం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు దూరంగా ఉండటం, అంబులెన్స్ సౌకర్యం ఆలస్యం కావడం వంటి సమస్యలు ఉన్నాయి అని అన్నారు. ఎన్నికల సమయంలో ఆదివాసీల కోసం అనేక వాగ్దానాలు చేశారని అవి నేడు అమలు కావడం లేదన్నారు. అందుకే ఆదివాసీలు బహుజన ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వారితో పాటు ఎస్సీలు ముస్లిం లు బహుజన రాజ్యాధికారం కోసం బెహన్ జీ మాయావతి గారి నాయకత్వంలో పని చేయాలని కోరారు. కేంద్రం లో అధికారంలో ఉన్న బిజెపి మతం పేరు మీద ప్రజలను విడదీసి నీచ రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. మనం అందరం ఐక్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జోన్ ఇంచార్జ్ కల్లెపెల్లి రాజేందర్ పార్లమెంట్ ఇంచార్జ్ సాలం బిన్ హసన్ జిల్లా అధ్యక్షుడు దుర్గం తుకరాం, జిల్లా ఉపాధ్యక్షుడు ముదస్సీర్ హుస్సేన్ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహ్మద్ సిరాజుద్దీన్ , ఆసిఫాబాద్ అసెంబ్లీ ఇన్చార్జి కనక ప్రభాకర్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి చునార్ కర్ చరణ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## డ్యామ్ కట్టపై దొరికిన రూ. 2 లక్షల విలువైన ఫోన్లు బాధితుడికి అప్పగింత




డ్యామ్ కట్టపై పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా దొరికిన సుమారు రెండు లక్షల రూపాయల విలువైన రెండు ఖరీదైన మొబైల్ ఫోన్లను లేక్ పోలీసులు అత్యంత నిజాయితీతో, వేగంగా స్పందించి బాధితుడికి అప్పగించారు. వివరాల్లోకి వెళ్తే...శనివారం (04-07-2026) లేక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ (ఎజ-455) శ్రీనివాస్, హోంగార్డ్ (ఎస్త్ర-272) శ్రీనివాస్ కలిసి డ్యామ్ కట్ట మీద నిరంతరంలాగే పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో వారికి కట్టపై పడిపోయి ఉన్న రెండు ఖరీదైన మొబైల్ ఫోన్లు (iPhone 16 Pro, Samsung Z Fold 6) లభించాయి. వీటి మార్కెట్ విలువ సుమారు రెండు లక్షల రూపాయల వరకు ఉంటుంది.?వెంటనే స్పందించిన సిబ్బంది సాంకేతికత మరియు స్థానిక సమాచారం సహాయంతో సదరు ఫోన్ల యజమాని వివరాలను సేకరించారు. ఆ ఫోన్లు కరీంనగర్‌కు చెందిన షేక్ సలీముద్దీన్ కుమారుడైన షేక్ సఫియుద్దీన్ (38) కి చెందినవిగా గుర్తించారు. వెంటనే బాధితుడిని పిలిపించి, లేక్ పోలీస్ సిబ్బంది సమక్షంలో ఆ ఫోన్లను అతనికి సురక్షితంగా అప్పగించారు. పోగొట్టుకున్న అత్యంత విలువైన ఫోన్లను తిరిగి అందించినందుకు బాధితుడు షేక్ సఫియుద్దీన్ పోలీసుల నిజాయితీకి మరియు త్వరితగతిన స్పందించిన తీరుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు విజ్ఞప్తి:

"డ్యామ్ మరియు పర్యాటక ప్రాంతాలకు వచ్చే ప్రజలు తమ విలువైన వస్తువులు, నగదు మరియు మొబైల్ ఫోన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా దొంగతనాలకు లేదా వస్తువులు పోగొట్టుకునే అవకాశం ఉంది కాబట్టి ప్రజలు జాగ్రత్తలు వహించాలి." శ్రీ రమేష్, లేక్ పోలీస్ RSI.?సకాలంలో స్పందించి నిజాయితీ చాటుకున్న హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, హోంగార్డ్ శ్రీనివాస్‌లను సీపీ గౌష్ ఆలం మరియు స్థానికులు అభినందించారు..

# రెచ్చగొట్టే మాటలు వద్దు పట్టుదలే ప్రగతియే ముద్దు

ఓ మనిషి
నిన్ను రెచ్చగొట్టే వారి
మాటలు పట్టించుకోకు
నీ మనసులోని
ధైర్యాన్ని వదులుకోకు
ఎవరో అనే మాటలను
అసలు వినకు నీముందుకు
సాగే అడుగును ఆపకు
కష్టపడే తత్వం పట్టుదలే
నీ తోడుకావాలి నీనీడ కావాలి
ముందుకెళ్ళే ఆలోచనే నీదారి
కావాలి గెలుపే నీ అడ్రస్ కావాలి
వెనక్కి లాగే శక్తులను
దాటుకుంటూ పో
అడ్డం వచ్చిన వారిని అడ్డుకుంటూ
ముందుకు సాగిపో
నీకంటూ ఒక కొత్త
చరిత్రను రాసుకో
నిందలు వేసే
పెదవులను
చూసి నవ్వకు
నిన్ను తక్కువ చేసే
మాటలకు లొంగకూ
నీలో ఉన్న శక్తిని
నువ్వు నమ్ముకో గెలుపు వైపు
నీప్రయాణం సాగించు
కాలం ఎప్పుడూ ఒకేలా
ఉండదు ఓటమి ఎదురైన
గెలుపు పాఠంగా మార్చుకో
ప్రగతి బాటలో
నీ అడుగులు పడాలి
నీ పయనం అందరికి
ఆదర్శం కావాలి
ఆకాశమంత ఎత్తుకు
ఎదగడమే నీహద్దు కావాలి
నిన్ను ఆపే ఏ ఆలోచనా వద్దు
నమ్మకంతో ముందుకు సాగిపో
విజయాన్ని అందుకొని లోకానికి చూపించు
నిన్ను వెనక్కి లాగే
విమర్శలను వినడం
ఆపేసి నీపట్టుదల
అనే ఇంధనంతో
ప్రగతివైపు దూసుకుపో
నీ గెలుపే నిన్ను రెచ్చగొట్టిన
వారికి సరైన సమాధానం అవుతుంది
నిందలు తుపానులు
నిన్ను చుట్టుముట్టిన
నీ ఆత్మవిశ్వాస దీపాన్ని
ఆరి పోనివ్వకు
నిన్ను గత కాలం వెక్కిరించిన
రాబోయే విజయం వారి
నోళ్లను మూయిస్తుంది
నీసంకల్పమే నీఆయుధం
అప్రతిహతంగా ముందుకు సాగిపో
నిరంతరం రెచ్చగొట్టడానికి
ప్రయత్నించేవారు మానసికంగా
అశాంతితో బాధతో ఉంటారు
అలాంటి వారి గురించి ఆలోచించి
మీసమయాన్ని వృధా చేసుకోకండి
గమ్యం వైపు అడుగులు వేసే
ప్రగతి పురోగతియే నీ హద్దైతే
నీవు సమాజానికి మార్గదర్శివి అవుతావు



నేదునూరి కనకయ్య

# ప్రతి జిల్లాకు స్పష్టమైన లక్ష్యాలు ఉండాలి.




**జనసైన్యం సిటి**

రాష్ట్ర, జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి జిల్లాకు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటి సాధన దిశగా కార్యాచరణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

వ్యవసాయం, తాగునీరు, ఆరోగ్యం, సాగునీరు, విద్య, వాతావరణ పరిస్థితులపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, చిన్న జిల్లాలు ఉండడం వల్ల పరిపాలన మరింత సమర్థవంతంగా సాగుతుందని, చిన్న సమస్యలు కూడా అధికారుల దృష్టికి వస్తాయని తెలిపారు. చిన్న జిల్లాల్లో ఐఏఎస్ అధికారులు అద్భుత ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి శాఖకు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. ప్రతి జిల్లా రాష్ట్ర, జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా తనదైన అజెండాతో ముందుకు సాగాలని అన్నారు. సమష్టి కృషితో వచ్చే ఆరు నెలల్లో రాష్ట్రంలో గణనీయమైన మార్పు తీసుకురావచ్చని తెలిపారు. జిల్లాల్లో ఎదురయ్యే ఏ సమస్యనైనా ఎప్పుడైనా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.

వర్షపాతం పరిస్థితులను సమీక్షిస్తూ కృష్ణా, గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఇప్పటివరకు సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైందని తెలిపారు. రాష్ట్రంలో రెండు జిల్లాల్లో అధిక వర్షపాతం, 19 జిల్లాల్లో సాధారణ వర్షపాతం, 11 జిల్లాల్లో లోటు వర్షపాతం, ఒక జిల్లాలో అత్యల్ప వర్షపాతం నమోదైందన్నారు. రాష్ట్రంలో సుమారు 70 లక్షల మంది రైతులకు రైతు భరోసా అందుతున్న నేపథ్యంలో రైతుల మొబైల్ నంబర్లు ప్రభుత్వానికి అందుబాటులో ఉన్నాయని, ప్రతి రైతుకు తెలుగు భాషలో వ్యవసాయ సూచనలు, వర్షపాతం వివరాలు, వాతావరణ హెచ్చరికలు ఎస్ఎంఎస్‌ల ద్వారా నిరంతరం పంపించాలని ఆదేశించారు.

రైతులకు అవసరమైన యూరియా నిల్వలు రాష్ట్రంలో తగినంతగా ఉన్నాయని, ప్రతి రైతుకు అవసరమైన సమయంలో అవసరమైన పరిమాణంలో యూరియా అందేలా చూడాలని సూచించారు. యూరియా వృథా కాకుండా, అవసరానికి మించి వినియోగించకుండా రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రత్యామ్నాయ పంటలు, ఉద్యాన పంటలు, ముఖ్యంగా ఆయిల్‌పామ్ సాగును పెద్దఎత్తున ప్రోత్సహించాలని సూచించారు.




ప్రభుత్వం బోనస్ అందిస్తున్న ఏడు రకాల సన్న వరివంగడాలపై రైతులకు స్పష్టమైన సమాచారం చేరేలా చూడాలని, ఆయా వంగడాల విత్తనాలు ప్రతి మండలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరి సాగు విస్తీర్ణాన్ని ప్రణాళికాబద్ధంగా తగ్గిస్తూ కూరగాయల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. పట్టణాలు, నగరాలకు సమీపంలోని రైతులు కూరగాయల సాగు చేపట్టేలా ప్రోత్సహించడం ద్వారా ప్రజలకు నాణ్యమైన కూరగాయలు అందడంతో పాటు రైతుల ఆదాయం కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. కాలానుగుణ వ్యాధుల నివారణకు జిల్లా స్థాయిలో పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలతో వెంటనే సమీక్ష సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. యాంటీ లార్వా కార్యక్రమాలను పెద్దఎత్తున చేపట్టాలని, ప్రతి శుక్రవారం అన్ని గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల్లో డ్రైడే కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. గురుకులాలు, హాస్టళ్లలో పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, జిల్లాల్లో ప్రతిరోజూ సీజనల్ వ్యాధుల నివేదికలను సమీక్షిస్తూ అవసరమైన మందులు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ప్రసవానికి సిద్ధంగా ఉన్న గర్భిణుల జాబితాను ముందుగానే సిద్ధం చేయాలని, వారిని ఆరోగ్య సిబ్బంది నిరంతరం ఫాలోఅప్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి సరఫరాకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలిపారు. గోదావరి, కృష్ణా ప్రాజెక్టుల నుంచి పట్టణాలు, నగరాలు, గ్రామాలకు బల్క్ తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థలు సమన్వయంతో ప్రతి ఇంటికి నీరు అందేలా చర్యలు తీసుకోవాలని, పైప్‌లైన్ లీకేజీలను వెంటనే నివారించాలని, నీటి వృథాను అరికట్టాలని సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో నీరు అత్యంత విలువైనదని, ప్రాజెక్టుల్లో కనీస నీటి మట్టం కొనసాగించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.

రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం మేరకు జూలై 1 నుంచి అమలులోకి వచ్చిన వీబీజీఆర్ఏఎంజీ (VBGRAMG) పథకాన్ని అన్ని జిల్లాల్లో సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో చేపట్టే తాగునీటి పనులకు ఈ పథకంలో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

విద్యాశాఖలో మధ్యాహ్న భోజన పథకం, అల్పాహార పథకాలను నాణ్యతతో అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. ఈ కార్యక్రమంపై మంత్రివర్గం సమగ్ర సమీక్ష నిర్వహించిందని, ప్రస్తుతం ఉపాధ్యాయులు, సిబ్బంది కూడా మధ్యాహ్న భోజనం, అల్పాహార పథకాలలో భాగమయ్యారని తెలిపారు. ప్రతిరోజూ మధ్యాహ్న భోజనం, అల్పాహారం తీసుకున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని, దీంతో నాణ్యత నియంత్రణ మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, విద్యా, వైద్య, రూరల్ వాటర్, వ్యవసాయ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ఉద్యమిస్తాం



**జనసైన్యం సిటి**

భూమికోసం,భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నాడు సాగించిన వీరోచిత, చారిత్రాత్మక తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో జిల్లాలో ప్రజా సమస్యలపై ఉద్యమిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు. శనివారం రోజున పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 80వ వర్ధంతి సిపిఎం జిల్లా కార్యాలయం ముకుందలాల్ మిశ్రాభవన్లో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ...యుక్త వయసులోనేతన నెత్తురుతో నేల తల్లి రక్త తిలకం దిద్ది పోరు శంఖం ఊదిన ధీరుడు దొడ్డి కొమరయ్య అన్నారు. ఆనాడు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ప్రదర్శనలో భాగంగా కడివెండి గ్రామంలో ముందు వరుసలో ఉన్న దొడ్డి కొమరయ్యను విసునూరు దేశ్ముఖ్ రామచంద్రారెడ్డి గూండాలు గడి పైనుండి జరిపిన కాల్పుల్లో నేలకొరిగాడన్నారు. ఆయన బలిదానం తెలంగాణ ప్రజల్లో ఆగ్రహ జ్వాలలు రగిలించిందని రైతాంగ సాయుధ పోరాటానికి నాంది పలికిందన్నారు. రాష్ట్ర సర్కార్ మిగులు భూములు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కోనేరు రంగారావు కమిషన్ నివేదికను పాలకులు అటకెక్కించారని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల ఇండ్లను కూల్చడమేనా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం దేశభక్తి పేరుతో దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందన్నారు. అన్నదమ్ముల వలె కలిసి జీవిస్తున్న మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటుందన్నారు. ఆనాడు కేవలం భూమి కోసమే పోరాటం జరగలేదని, సామాజిక న్యాయం కోసం, సమానత్వం కోసం, కుల నిర్మూలన, కుల వర్ణ వివక్షల వ్యతిరేకంగా అసమానతలు లేని సమాజం కోసం ఉద్యమించారన్నారు. దొడ్డి కొమురయ్య ఆశయ స్ఫూర్తితో జిల్లాలో పేద, బడుగు, బలహీన వర్గాల పక్షాన రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునుటి శ్రీనివాస్, ఎడ్ల రమేష్, డి నరేష్ పటేల్, నాయకులు రాయికంటి శ్రీనివాస్, పుల్లల మల్లయ్య, గజ్జల శ్రీకాంత్, కే అరవింద్, శివ, లక్ష్మి, మానస, ఆకాష్, సందేశ్ తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం పంట కొనుగోళ్లకు 100 రోజుల ముందస్తు ప్రణాళిక




రానున్న వానాకాలం పంట కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు ఇప్పటినుండే ప్రణాళిక రూపొందిస్తున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ సంచాలకులు శ్యాం ప్రసాద్ లాల్ పేర్కొన్నారు.వానా కాలం పంట కొనుగోళ్లకు 100 రోజుల ముందస్తు ప్రణాళిక, గత ఖరీఫ్ లో సేకరించిన ధాన్యం మిల్లింగ్ తదితర అంశాలపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్లతో కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ సంచాలకులు శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ రానున్న వానాకాలం పంట కొనుగోళ్లకు ఇప్పటినుండి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. గత యాసంగిలో మిల్లర్లు, అధికారుల సమన్వయ సహకారంతో రాష్ట్రంలో సుమారు 82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని వివరించారు. రానున్న వానాకాలం కొనుగోళ్లకు అధికారులు, మిల్లర్లు సమన్వయంతో ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. ఈ వానాకాలంలోనూ 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా వేస్తున్నామని, ఇందుకు తగినట్టుగా సమాయత్తం అవ్వాలని సూచించారు.

ప్రభుత్వం నిర్దేశించిన గడువు ముగిసేలోగా వంద శాతం ధాన్యం మిల్లింగ్ లక్ష్యాలను పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. సీఎంఆర్ లక్ష్యాలను సకాలంలో చేరుకోవడానికి అవసరమైతే మిల్లుల్లో పని గంటలను పెంచి, నిరంతరాయంగా మిల్లింగ్ ప్రక్రియ కొనసాగేలా చూడాలన్నారు. ప్రభుత్వం నుండి ప్రతి మిల్లుకు ఒక మానిటరింగ్ అధికారిని నియమించాలని సూచించారు. పౌరసరఫరాల శాఖ అధికారులు, తహసీల్దార్లు నిరంతరం క్షేత్రస్థాయిలో రైస్ మిల్లులను సందర్శించి మిల్లింగ్ ప్రక్రియను పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, పౌరసరఫరాల సంస్థ మేనేజర్లు పాల్గొన్నారు.




# అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ లో ఘనంగా హౌస్ ఎలక్షన్స్

**జనసైన్యం సిటి**

ఎన్నికల ద్వారానే ప్రజలకు వసతులు కల్పించబడతాయని మరియు ప్రభుత్వం యొక్క పాత్ర తెలుస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించినటువంటి వివిధ విభాగాల ఎన్నికల ప్రక్రియను వేడుకగా ప్రారంభించి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశంలో ఎన్నికలు చాలా కీలకంగా వ్యవహరిస్తాయని ఎన్నికల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరడంతో పాటు వారికి కావలసినటువంటి వనరులు కల్పించబడుతున్నాయని వారు అభిప్రాయపడ్డారు. పాఠశాలలో విద్యార్థులకు ఎదురవుతున్నటువంటి సమస్యలను యజమాన్యానికి తెలియపరచడానికి మరియు పాఠశాలకు ప్రాతినిధ్యం వహించడానికి ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని వారు చెప్పారు. పాఠశాలలోని విద్యార్థులను నాలుగు విభాగాలుగా విభజించి ఎన్నికలను నిర్వహించినట్లు చెప్పారు.

లక్ష్య, సరస్, తేజస్ ఒ ధ్రువ విభాగాల కెప్టెన్ మరియు వైస్ కెప్టెన్ల ఎన్నుకోవడానికి విద్యార్థులు అందరూ వారి ఓటు హక్కును వినియోగించారు. ఎన్నికల ప్రక్రియ ముందు పాఠశాలలో విద్యార్థులు మన కేటాయించిన గుర్తులతో ప్రచారం చేసి ఎన్నికల వాతావరణ తలపించే విధంగా చేశారు



ఓట్ల లెక్కింపు ఒకటి రెండు రోజుల్లో నిర్వహిస్తామని మరియు ఫలితాలు వెల్లడించి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని చాలా గొప్పగా నిర్వహించడం జరుగుతుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





